





## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 22, డిసెంబర్ 2024 16 పేజీలు

# సబ్సిడీ గ్యాస్‌బండలు బుక్కుతున్నారు

## వినియోగదారులకు తెలియని టెక్నాలజీ

## కొందరు డీలర్లకు వరం

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

వంట గ్యాస్‌ను పక్కదారికి మళ్లించి డబ్బులు దండుకొంటున్నారు. ఓటిపిలు, నెట్ పేజిలు తెలియని అమాయక వినియోగదారులే లక్ష్యంగా చేసుకొని జిల్లాలో ఈ గ్యాస్ దందా యథేచ్ఛగా సాగుతోంది. ఈ గ్యాస్ దందాను అరికట్టాల్సిన సివిల్ సప్లయి శాఖ అధికారులు అచేతన వస్తలో ఉండిపోవడంతో కొందరు డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారు. గృహ అవసరాలకు వాడే సబ్సిడి గ్యాస్ సీలిండర్లను వాణిజ్య అవసరాలకు విక్రయించి అక్రమంగా కొందరు డీలర్లు తమ జేబులు నింపుకుంటున్నారు. 14.2కేజిల వినియోగదారుల సిలిండర్ ధర 840.00రూపాయలు అలాగే వాణిజ్య అవసరాలకు ఉపయోగించే 19.0కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.2010లు కేంద్ర ప్రభుత్వం వినియోగదారులకు సబ్సిడి రేటుకు సరఫరా చేస్తుంది. ఇలా సబ్సిడిపై వస్తున్న సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసిన పెద్ద పెద్ద హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, కబాబ్‌సెంటర్లు, తోపుడు బండ్లపై నిర్వహించే తదితర వాటిల్లో సబ్సిడి గ్యాస్ ను విక్రయించి తమజేబులు నింపుకుంటున్నారు.

ప్రధానంగా వినియోగదారులకు అవసరమైనన్ని సిలిండర్లు అందించాలనే నిబంధన ఉంది. ఆ నిబంధనలను అడ్డం పెట్టుకొని అక్రమంగా గ్యాస్ సిలిండర్లను అమ్ముకుంటున్నారు. ప్రధానంగా గృహ అవసరాలకు వాడే 14.2 కిలోల సిలిండర్ ధర కేజి ఒక్కంటికి రూ.59.15 పైసలు పడుతుంది. అదే వాణిజ్య అవసరాలకువాడే 19కిలోల గ్యాస్ సిలిండర్ కేజి ఒక్కంటికి 105.75పైసలు పడుతుంది. అంటే గృహ అవసరాలకు వాడే గ్యాస్ కన్నా వాణిజ్య అవసరాలకు వాడే గ్యాస్ ధర 100శాతం అధికంగా ఉంటుంది. జిల్లాలో గ్యాస్ ఏజేన్సిలు 33 మహలక్ష్మి లబ్దిదారులు 2,27,193, సింగిల్ సిలిండర్ లబ్దిదారులు 2,51,112, డబుల్ సిలిండర్ లబ్దిదారులు 1,19,087, దీపం పథకం లబ్దిదారులు 63900, సిఎస్ఆర్‌పథకం కింద 23501, ఉజ్వల పథకం కింద 70,624 మొత్తం కనెక్షన్లు 5,28,224 ఉన్నాయి. దీంతో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా గృహ అవసరాలు గ్యాస్‌ను వాణిజ్య వినియోగానికి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వాణిజ్య అవసరాల కోసం

2లో..







## సింగరేణి డే వేడుకలకు సర్వం సిద్ధం

- అలరించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- మైమరిపించే మ్యాజిక్ షో... హాస్యవల్లరి
- సినీ, టీవీ ఆర్టిస్టులతో ప్రత్యేక కార్యక్రమాలు
- విలేఖరుల సమావేశంలో జీఎం పర్సనల్ శ్రీనివాసరావు

5వ పేజీలో...




16వ పేజీలో...

## శరవేగంగా ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు

ఎటువంటి లోటుపాట్లకు తావు ఇవ్వద్దు

-అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

-రెవెన్యూ, పోలీసుశాఖల సమక్షంలో పట్టిష్ట పర్యవేక్షణ

-గోదావరిలోకి భక్తులు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలి

-వైద్యాధికారుల మొబైల్‌టీంలను ఏర్పాటు చేయాలి

-ఈ నెల 27న సీఆర్‌పీపై పోలీసు, గ్రామపంచాయతీ శాఖల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

-గిరిజన సాంస్కృతిక స్టాల్స్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

-డివిజన్, మండల స్థాయి అధికారులతో ఆర్డీవో దామోదర్‌రావు సమీక్షా సమావేశం

## ఘనంగా.. సెమీ క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న కలెక్టర్




5వ పేజీలో...

# సబ్సిడి గ్యాస్ బండలు బుక్కుతున్నారు

(మొదటి పేజీ తరువాయి..)

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగించ రాదు. కానీ ఆ సిలిండర్ల ధర ఎక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు డీలర్లు హోటళ్లకు గృహ అవసరాల సిలిండర్లను సరఫరా చేస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు పేదలు ఉండే సమ్ఏరియాలో, అవసరముండే ఏజెన్సీ ఏరియాలో గ్యాస్ సిలిండర్ల వినియోగం తక్కువగా ఉంటుంది. 2,3 సిలిండర్లు ఏటా వినియోగించుకునే వినియోగదారుల నుంచే వినియోగదారుల పేరుతో సిలిండర్లను బుక్చేసి వ్యాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్నారు. వినియోగదారుడు గ్యాస్ సిలిండర్ కావాలంటే మొదట బుక్ చేసుకోవాలి. ఆ తరువాత డెలివరీ సమయంలో సెల్ వచ్చే ఓటిపి వివరములను డెలివరి బాయ్కు చెప్పాలి. ఇదంతా సామాన్య వినియోగదారులకుతెలియకపోవడంతో డెలివరి బాయ్లే ఈ ఓటిపి నెంబర్లు చెప్పి సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్నారు. ఈ సమయంలో వినియోగదారుడికి సెల్నెంబరుకు బుక్ చేసినట్లు డెలివరి అయినట్లు మెసేజ్వచ్చినప్పటికి ఆ విషయాన్ని సామాన్య వినియోగదారుడు పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా వారు వ్యవహారం సాగుతుంది. కొందరు డీలర్లు డెలివరి బాయ్స్కు ఈ తరహా ట్రైనింగ్ ఇచ్చి తమకు ఉన్న పరిజ్ఞానంతో అమాయక వినియోగ దారులను మోసం చేస్తున్నారు. వినియోగదారులకు మహాలక్ష్మి పథకం క్రింద ఒక్క సిలిండర్కు 500 సబ్సిడి పడటంతో కొందరు వినియోగదారులు సబ్సిడి వస్తుంది అనే ఆలోచనతో సైతం గమ్మున ఉంటున్నారు. ఇది ఇలా ఉండగా డెలివరి బాయ్స్ దందా కూడా మరో వైపు యదేచ్ఛగానే సాగుతుంది. 5కిలోమీటర్ల వరకు వినియోగదారుడుకి ఉచితంగా సిలిండర్ను డోర్ డెలివరి చేయాలి. 30 కిలోమీటర్లు అయితే రూ.10లు అంతకు మించి దూరం ఉంటే రూ.15లు సిలిండర్కు వసూలు చేసుకొనే వీలుంది. కొందరు డెలివరి బాయ్స్ సైతం వినియోగదారులకొందరు వద్ద నుంచి డెలివరి పేరుతో జేబులు నింపుకుంటున్నారు. ఒక వైపు సెల్లకు వచ్చే సమాచారం చూసుకునే పరిజ్ఞానం లేని వినియోగదారులు ఇంకో వైపు తమకు సబ్సిడి పడుతుంది కదా అని వినియోగదారులు ఆలోచన వల్ల కూడా డీలర్లు వాణిజ్య అవసరాలకు సిలిండర్లను మళ్లీస్తున్నారు. పెండ్లిల్లు జరిగే పంక్షన్ హాల్, పెద్ద పంక్షన్లో సైతం వంటలకు ఈ గ్యాస్నే వాడుతున్నారు. దీనికితోడు సివిల్ సప్లయి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడంలో డీలర్లు గ్యాస్ సిలిండర్లను మూడు పువ్వులు ఆరుకాయలుగా విక్రయించుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

## సైన్సు పెయిర్ లో విద్యార్థుల ప్రతిభ

చిలుకూరు డిసెంబర్ 21 ప్రభాతవార్త



కోదాడలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక సైన్సు ప్రదర్శనలు చిలుకూరు జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభశాటారు

శ్రీరామ్ ఆదిత్యలు సైన్సు ఎగ్జిట్ జనరేటింగ్ ఎలక్ట్రిసిటీ కి సంబంధించిన వాటిలో రాణించి జిల్లా ద్వితీయ స్థాయి బహుమతులు సాధించారు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు మీట్స్ లో ఘనంగా ప్రెషర్సు డే వేడుకలు డిసెంబర్ 21 ప్రభాతవార్త మండల పరిధిలోని స్థానిక మినిట్స్ ఫార్మసీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మధిర ప్రతి రెడ్డి వైస్ చైర్మన్ మధిర గౌతంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి రాము వివిధ శాఖల అధిపతులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

కోదాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 22 ఆదివారం కావటం వలన శనివారం నాడు పాఠశాల యందు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. శుద్ధ గణితం, గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు కనుగొనడం ద్వారా గణిత శాస్త్ర అభివృద్ధికి శ్రీనివాస రామానుజన్ అయ్యం గారు ఎనలేని కృషి చేశారన్నారు . శ్రీనివాస రామానుజన్ గారి ఫోటో కి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. శ్రీనివాస రామానుజన్ జీవిత విశేషాలు, గణిత శాస్త్ర అభివృద్ధికి చేసిన కృషిని డిజిటల్ షో ద్వారా



విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ గారు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పాండురంగ చారి, ఎస్ కె. ఖా జా మియా, వేణు కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, లింగయ్య, హేమలత, వీర బ్రహ్మ చారి, చిన్నప్ప, జానకిరామ్, రవి, శ్రీనివాస్, బడుగుల సైదులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధుల యోగ క్షేమాలను తెలుసుకున్న జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కౌన్సిల్ చైర్మన్

మునగాల డిసెంబర్ 21 ప్రభాతవార్త

వృద్ధుల యోగక్షేమాలను ఇలా లీగల్ సర్వేర్ అథారిటీ కౌన్సిల్ చైర్మన్ శ్రీ వాణి అడిగి తెలుసుకున్నారు. శనివారం మండల పరిధిలోని ముకుందా పురం గ్రామంలో ఉన్న ఇందిర వృద్ధ అనాధాశ్రమాని ఆశ్రమాన్ని సంద ర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పరామర్శించి వారి యోగక్షమాలను అడిగి తెలుసుకుని ఆశ్రమంలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం పట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు తగు రీతిన ఆహారాన్ని ఇవ్వడం పట్ల అభినందించారు .తదుపరి వృద్ధులకు బ్రెడ్డు ,గ్లాస్ లు పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఆశ్రమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆశ్రమ నిర్వాహకులు విజయమ్మ ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి న్యాయవాదులు చింతకుంట్ల రామిరెడ్డి సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రవీణ్ కుమార్ . మురళి . వీరభద్రరావు లక్ష్మీకాంత్ సత్యనారాయణ పిళ్లై వాస్తు నిర్మాణ్ వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

నడిగూడెం లోని పల్లె దవాఖానా లోని వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ ప్రసన్న కోరారు. శనివారం జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న సేవలను వివరించారు. ఆరోగ్యం పై మరింత అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గర్భిణీ స్త్రీ ప్రసవం కోసం అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. టీకాలు క్రమం తప్పకుండా వేయాలని, వ్యాధి నిరోధక టీకాలు చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. 12 రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు కోసం ఇతర శాఖ అధికారుల సహకారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హరినాథ్, అన్ని శాఖల అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించాలి

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీల్లో పాల్గొనేలా పలు క్విజ్ పోటీలను నిర్వహించాలని నర్సాపురం ఉన్నత పాఠశాల హెచ్.ఎం బక్కంటి శ్రీనివాసరావు అన్నారు. గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితంలో క్విజ్ పొఓటీలను గణిత ఉపాధ్యాయుడు సోయం కృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.ఎం మాట్లాడుతూ ... క్విజ్ పోటీలు గణితానికి పట్టుకొమ్మలని, గణితంలో మెలకువలు తెలుసుకునేందుకు విద్యార్థులకు పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్తో పాటు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్లూరి బొర్రయ్య, జీ.వీ.వీ.ఎస్ స్వామి, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సమావేశం

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :




లక్ష్మీనగరం గ్రామంలో ఇటీవల నూతనంగా ఏర్పడ్డ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గుడ్లు, రాగిజావ, తదితర రుచికరమైన భోజనం అందించడానికి కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు హైమావతి, పలువురు తల్లిదండ్రులు, విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



స్థానిక బాలికల ఉన్నత పాఠశాల భద్రాచలం నందు నల్గొండ జిల్లాలో 28 ,29 ,30 తేదీలలో జరిగే టీఎస్ యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ మండల విద్యాధికారి తోట మల్ల రమ చేతులమీదుగా శనివారం టీఎస్యూటీఎఫ్ కార్యవర్గం పోస్టర్ల ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్, కార్యదర్శి పుష్పలత, సీనియర్ నాయకులు రాజ శ్రీనివాస్, సంఘ సభ్యులు సత్యవాణి, నాగ సువర్చల, తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:**

అన్నపురెడ్డిపల్లిలోని తెలంగాణ సాంఘీక,సంక్షేమ బాలురా ఆశ్రమ పాఠశాల, కళాశాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం సందర్శించారు. తరగతి గదులను,హాస్టల్ గదులను, వంటశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు. ముందుగా తరగతి గదులకు వెళ్లి అక్కడ ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించి, విద్యార్థులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల అందరితో





సమావేశమయ్యారు. హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలుగుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరేలా మెలగాలని తెలియజేశారు.మన తల్లిదండ్రులను చదువు చెప్పే గురువులను జీవితంలో ఏ స్థాయికి చేరినా మరువకూడదని తెలిపారు.చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.సినిమాలలో చూపించే మంచిని మాత్రమే తీసుకొని ఆ మార్గంగా స్ఫూర్తిని పొందాలని,హీరో లాగా నిజజీవితంలో ఫీలయ్యి చెడు మార్గంలో నడిస్తే చివరికి జీరో అవుతారని అన్నారు.అనంతరం వంటశాలను స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాలును పరిశీలించి అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కొత్త మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజన కార్యక్రమంలో పాల్గొని వారితో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పి ఇన్స్పెక్టర్ నాగరాజు,



జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, అన్నపురెడ్డిపల్లి ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## తమిళనాడు కాంచి క్షేత్రంలో భగవన్నామ సంకీర్తన



**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

కామేపల్లి అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో తమిళనాడులోని కాంచీపురం క్షేత్రంలోని విజయేంద్ర సరస్వతి స్వామి పీఠం నందు హరే రామ నామ సంకీర్తన సప్తాహం శనివారం నుండి ప్రారంభమైయ్యాయి. స్దానిక భక్త మండలి ఆధ్వర్యంలో అయోధ్య మధురామాయ కాశీ కాంచి అవంతిక ద్వారావతి చేయవా సప్తాయిచే మోక్షదాయక అను సప్త మోక్షపురులలో హరే రామ నామ సంకీర్తన చేసేందుకు భక్తమండలి పూనుకుంది.దానిలో భాగంగా ద్వారక మధుర హరిద్వార్ ఉజ్జయినిలలో సప్తహాలు పూర్తి చేసుకొని నేడు అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచి క్షేత్రంలో శంకరమఠం నందు హరే రామ సప్తాహం ప్రారంభించారు. ఇలాంటి మహత్తర కార్యక్రమంలో సుమారు 60మందికి పైగా భక్త మండలి సభ్యులు పాల్గొనటం గ్రామస్తులు చేసుకున్న పుణ్యంగా భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భక్తమండలి అధ్యక్షులు గోట్టుపర్తి శివాజి, మాతాజి.కేశగాని నగేష్, జక్కుల మనోజ్‌తో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తోట దేవి ప్రసన్న



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల నందు ఈరోజు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థి విద్యార్థులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న దేవి ప్రసన్న భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ... తరగతి గదిలో ఎలా ఉంది అడిగి తెలుసుకోవడంతో పాటు శారీరక శుభ్రత కూడా అవసరమని వాళ్ళకి తెలియజెప్పడం జరిగింది ఆరోగ్యకరమైనటువంటి పోషక ఆహారాన్ని రాష్ట్ర ప్రభుత్వము ప్రజా ప్రభుత్వము అందిస్తున్నందుకు మీ మా అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు పాఠశాల గురించి అక్కడ ఉన్నటువంటి అధ్యాపకుని అడిగి తెలుసుకున్నారు, మధ్యాహ్నం భోజన వర్కర్స్ తో కూడా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పట్టణ మరియు మండలాల అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, సావిత్రి, రాజేశ్వరి,సులోచన, మహిళా కాంగ్రెస్ నాయకురాలు హైమావతి, విద్య, విజయలక్ష్మి, సుప్రియ, పూజ ఆదిలక్ష్మి,భాగ్య, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



**మధిర రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

మధిరలోని జీవీ అకాడమీలో శనివారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాసా రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 8,9,10తరగతుల విద్యార్థులు తయారుచేసిన మ్యాథ్స్ క్విజ్‌బోర్డ్, మ్యాథ్స్ వరల్డ్, జియోమెట్రికల్ పార్క్, ట్రిగానమీటరిక్ రేషియా క్విజ్‌బోర్డులు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా జీవీ అకాడమీ చైర్మన్ వెంపటి గోపిచంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో గణితంపై ఉన్న ఆసక్తిని, సృజనాత్మకతను వెలికితీయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన గణిత క్విజ్, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు... ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి.... గొల్లపల్లి రామకృష్ణ (70) వృద్ధాప్యంతో పాటు అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు.ఈ నేపథ్యంలో జీవితం మీద విరక్తి చెంది ఎలకల మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తుమ్మల యుగంధర్‌ను కలిసిన దొడ్డ వేణు

**కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్‌ను కామేపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ వేణు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, 20వ,డివిజన్ నాయకులు యలనాటి కోటేశ్వరరావు, కాటేపల్లి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## స్వామివారికి సర్వాంగాభిషేకాలు





**ఎర్రుపాలెం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి పల్లకి సేవగా మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, పర్యవేక్షకులు కె.విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, రాజీవ్ శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

**మధిర రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



తల్లిదండ్రులు ఇళ్ల వద్ద తమ పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించి పాఠశాలలకు పంపించాలని ప్రధానోపాధ్యాయుడు వి.సంగారావు సూచించారు. శనివారం మండల పరిధిలోని నాగవరప్పాడు యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఏ ఆహార పదార్థాల్లో పోషక విలువలు ఉంటాయోనని తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చే సమయంలో పోషకాహారిన్న అందిస్తూ చదివించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు పోషక విలువలతో కూడిన ఆహాపదార్థాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగయ్య, నాగేంద్రమ్మ, సీహెచ్.రవికుమార్, టి.కృష్ణయ్య, అంగన్‌వాడీ టీచర్ కృష్ణవేణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సెంట్రల్ బ్యాంకు పౌండేషన్ డే



**మధిర రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

మధిరలోని సెంట్రల్ బ్యాంకు కార్యాలయంలో శనివారం పౌండేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ జి.సుబ్బారావు మాట్లాడుతూ సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనేది భారతీయులచే పూర్తిగా యాజమాన్యం నిర్వహించబడే మొదటి భారతీయ వాణిజ్య బ్యాంకు అని తెలిపారు. బ్యాంకు స్థాపకుడు సర్ సోరాబ్జీ పోచ్‌ఖానావాలా కలల అంతిమ సాక్షాత్కరమేనన్నారు. స్మాల్ ఇండ్రస్టీయల్, హౌసింగ్ లోన్ 8.25శాతం, వెహికిల్ లోన్ అన్ని బ్యాంకుల కంటే తక్కువ వడ్డీ రేటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.




## విద్యార్థులు పోషకాహారం తినాలి

**ప్రధానోపాధ్యాయులు మాన్సింగ్**

*బూర్గంపహాడ్, డిసెంబర్ 21,ప్రభాతవార్త:*



తెలంగాణ ఆహారోత్సవం సందర్భంగా బూర్గం పహాడ్ మండల పరిధిలోని సందేళ్ల రామాపురం ప్రాథమిక పాఠశాలలో ఆహారోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు . ఈ కార్య క్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులు ఇంటి వద్ద వంటకాలు చేసుకొని పాఠశాలకు తీసుకొచ్చి ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి మాన్సింగ్ మాట్లాడుతు ప్రతిరోజ ఆహారంలో పౌష్టిక విలువలు సమపాళ్ళలో ఉన్నట్లయితే, నిరాధిక శక్తి మెరుగై, పిల్లలు ఆరోగ్య కరమైన బాల్యాన్ని గడపగలుగుతారని తెలిపారు . అందుకోసం ప్రతిరోజు ఆహారంలో పెండి పదార్థాలు, లభించే మొక్క జొన్న, రాగులు, పలాలు, కూరగాయలు, విటమిన్ ఏ అధికంగా ఉండే బొప్పాయి. ఆకుకూరలు మొలకైతనే హులు. ఎండిన పండ్లు ఓడిపప్పు, పాలు. గుడ్లు, మాసాహారం వంటి పోషకాలు ఉన్న ఆహారాన్ని పిల్లలకు అందించాలని తెలియజేశారు. అనంతరం ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. తల్లిదండులు వీటిని ఏ విధంగా చేశారు అని అడిగి తెలుసుకున్నారు. అన్ని పోషక లవణాలు అధికంగా లబించే రాగిలడ్డులు తయారు చేసిన శ్రీమతి భాగ్యలక్ష్మి కి పదార్థానికి ఎంపిక చేసి బహుమతులు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శ్రీమతి నాగలక్ష్మి చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ మోడల్ గృహానికి భూమిపూజ

**-భూమిపూజలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*దుమ్ముగూడెం,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ఇందిరమ్మ గృహ నిర్మాణాల్లో భాగంగా ఇందిరమ్మ గృహ నమూన నిర్మాణానికి భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు శనివారం భూమి పూజ చేశారు. మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణ వద్ద శాస్త్రయుక్తంగా భూమిపూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇందిరమ్మ గృహ నిర్మాణాలను చేపట్టనుందని, అందుకు సంబంధించిన సర్వే పనులు జరుగుతున్నాయని, త్వరలో లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్‌తో మండల పరిస్థితులపై ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, హౌసింగ్ డీఈ వీ.సుబ్రహ్మణ్యం, ఏఈ జీ.రాము, గిర్ధావర్ కల్లూరి వెంకటేశ్వరరావు, పలువురు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**-ఆకట్టుకున్న విద్యార్థులచే గణిత ప్రదర్శన**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



గణిత పితామహుడు శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన గణిత ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబులు మాట్లాడుతూ .. బ్రిటిష్ కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త అని గుర్తు చేశారు. 20 శతాబ్దంలోని గణిత పితామహులలో శ్రీనివాస రామానుజం ఒకరు అని అన్నారు. అటువంటి గణిత మేధావి జయంతి సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శన ఎంతో ఉపయోగకరమని స్పష్టం చేశారు. మహనీయుల జయంతుల సందర్భంగా విద్యార్థులతో కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యాసంస్థలలో మొదటినుండి మేధావుల ప్రముఖుల జయంతులు వర్ధంతిల సందర్భంగా వ్యాసరచన పోటీలు క్రీడా పోటీలు సాంస్కృతిక కళా పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తద్వారా విద్యార్థులలో భయాందోళనలు స్టేజి ఫియర్ వంటి మానసిక సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన ఈ గణిత ప్రదర్శనను నన్నపనేని మోహన్ హై స్కూల్ గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ ప్రారంభించగా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ బాబురావు, విద్యాసంస్థల కో.డైరెక్టర్ మాగంటి సాయి సూర్యతో పాటే ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ సిఆర్టిల సమస్యలు పరిష్కరించాలి -టిపిటిఎఫ్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ విద్యాసంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల (సిఆర్టి) సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బుటారి రాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారిలు ప్రభుత్వాన్ని కోరారు. ఐటీడీఏ కార్యాలయం ముందు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సిఆర్టి లు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపి వారిని ఉద్దేశించి బుటారి రాజు, మునిగడప రామాచారిలు మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచినప్పటికీ నూతన ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే కాంట్రాక్టు ఉద్యోగులను పట్టించుకోకపోవడం బాధాకరమని, గత ప్రభుత్వ విధానాలను ప్రస్తుత పాలకులు కూడా కొనసాగిస్తున్నారని, గిరిజన సంక్షేమ సిఆర్టి లకురెండు సంవత్సరములు గడిచిన పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం, సుమారు గత ఏడు నెలల నుండి నెలవారి జీతములు విడుదల చేయకపోవడం విచారకరమని, అతి తక్కువ నామమాత్రపు వేతనంతో పని చేస్తున్న వీరికి నెలనెలా జీతం చెల్లించకపోవడం ప్రభుత్వ నాంచివేత ధోరణికి నిదర్శనమని అన్నారు. సరిపడా విద్యాసంస్థలు పనిభారం ఉన్నప్పటికీ వీరి సర్వీసును రెగ్యులరైజ్ చేయకపోవడం, సమస్యలు పరిష్కరించకపోవడం, వారు పనిచేస్తున్న పోస్టు యొక్క కనీస వేతనమును చెల్లించకపోవడం, రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వీరికి అన్ని రకాల ఆర్థిక లాభాలు సౌలభ్యాలు కల్పించకపోవడం ప్రభుత్వ శ్రమదోపిడికి నిదర్శనమని, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉదృతరూపం దాల్చడానికి ముందే ప్రజా ప్రభుత్వం అని తమకు తామే అభివర్ణించుకుంటున్న పాలకులు సిఆర్టి లతో చర్చలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా క్రిస్టమస్ ముందస్తు సంబురాలు

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



స్థానిక నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ భద్రాచలం నందు ముందస్తు సెమీ క్రిస్టమస్ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ జిల్లా కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, టిఎస్జివోస్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యమని, అన్ని మతాలను సర్వ సమాన సౌభ్రతత్వంతోని అటు ప్రజలు, ఇటు ఉద్యోగస్తులు మెసులుకోవాలని అన్నారు. క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు సాధిక్ పాషా, ట్రెజరర్ పడిగ నరసింహారావు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశానికి మూలతత్వం అని, దాన్ని భారతీయ పౌరులుగా అందరూ... అన్ని మతాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగమూర్తి, గాంధీ, పాపారావు, శ్రీనివాస్, వెంకట నరసయ్య, మల్లికార్జున్, ప్రసాద్, శ్రీదేవి, లక్ష్మీ, చంద్రలేఖ, నిఖిత, శాంత, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌టీల నిరవధిక సమ్మెకు టీఎస్ టిటిఎఫ్ మద్దతు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



ఇటీవల భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు కాంట్రాక్టు రెసిడెన్సియల్ టీచర్ (సీఆర్‌టీ)ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు టిఎస్ టిటిఎఫ్ శనివారం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా టీఎస్‌టీటీఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు భూక్యా శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలో 24 గంటల పాటు పని చేస్తున్న సిఆర్టిలను అధికారులు గుర్తించి సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలన్నారు. వేతనాలు ఆరు నెలలకో సారి ఇవ్వడం వల్ల కుటుంబాలు చిద్రం అవుతున్నాయని అందువల్ల మినిమమ్ టైమ్ స్కెల్, మహిళ ఉపాధ్యాయులకు 180 రోజుల ప్రసూతి సెలవులు, ఉద్యోగ భద్రతతో పాటు, ప్రభుత్వమే హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం, విధినిర్వాహణలో మరణించిన సిఆర్టి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో పాల్వంచ మండల ప్రధాన కార్యదర్శి నునవత్ బిక్షం తదితరులు ఉన్నారు.

## ఐటీసీ పీఎస్‌పీడీ పరిశ్రమలో గుర్తింపు సంఘ ఎన్నికల వాతావరణం

**-భారీ ర్యాలీ నిర్వహించిన టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలు**

*సారపాక, ప్రభాతవార్త :*

ఐటీసీ పీఎస్‌పీడీ పరిశ్రమలో జరగబోయే గుర్తింపు సంఘం ఎన్నికల వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. శనివారం ఖమ్మం కలెక్టరేట్ నందు డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ నిర్వహించిన సమావేశానికి టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాలు భారీ కార్ కాన్వాయ్‌తో ఐటీసీ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్ నాయకత్వంలో 300ల మందికి పైగా కార్యకర్తలకు ఖమ్మం తరలి వెళ్ళారు. 80కు పైగా కార్లతో కూడిన కాన్వాయన్‌ను టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర టీఎన్‌టీయూసీ ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు చావా మహేశ్వరరావు, బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాళ్ళూరి జగదీశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ స్థాయిలో కార్యకర్తలు కార్ కాన్వాయ్ తరలివెళ్లడంతో టీఎన్‌టీయూసీ, మిత్రపక్షాల గెలుపుకు తథ్యమని పలువురు రాజకీయ విశ్లేషకులు జోష్యం చెపుతున్నారు.



# ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

*కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*

ఐడిఓసి కార్యాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సెమీ క్రిస్టమస్ కేక్ ను కలెక్టర్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. క్రిస్టమస్ పండుగ శాంతి, సంతోషానికి, త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణంగా



జరుపుకుంటామన్నారు. క్రీస్తు జీవనగమనం అందరికీ ఆచరణీయమని అన్నారు. క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర



వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. అందరూ ఐకమత్యంతో మెలుగుతూ ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, ఏవో రమాదేవి, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి డే వేడుకలకు సర్వం సిద్ధం...

**- అలరించినున్న సాంస్కృతిక కార్యక్రమాలు- మైమరిపించే మ్యాజిక్ షో... హాస్యవల్లరి**

**- సినీ, టీవీ ఆర్టిస్టులతో ప్రత్యేక కార్యక్రమాలు - విలేఖరుల సమావేశంలో జీఎం పర్సనల్ శ్రీనివాసరావు**

*కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*

సింగరేణి దినోత్సవ వేడుకలు2024 కి సింగరెణీయులు,వారి కుటుంబ సభ్యులు మరియు పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరుపాల్గోని ఆనందించాలని జిఎం(పర్స నల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి కే.శ్రీనివాస రావు అన్నారు. దక్షిణభారత దేశ ఇంధన వనరుల అవసరాలను తీరుస్తూ 136 సంవత్సరాల ఘన చరిత్ర కలిగి తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తూ సంక్షేమ కార్యక్రమాల్లో తలమానికంగా నిలిచిన మన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలను డిసెంబర్ 23 వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా జరుపనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మన సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ గారు హాజరైతారని, వేడుకల పోస్టర్లను శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం(పర్స నల్) వెల్ఫేర్ ఆర్సి శ్రీ కే.శ్రీనివాస రావు గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ... సింగరేణి దినోత్సవ వేడుకలలో సింగరేణీయులు వారికుటుంబ సభ్యులు మరియు పట్టణ పరిసర ప్రాంత వాసులు అందరూ పాల్గొని ఆనందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ సినీ గాయకులు ధనుంజయ్, ప్రణీత, శృతిక సముద్రాల చే సినీ సంగీత విభావరి, ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారిణి డాక్టర్ సీతాప్రసాద్ బృందంచే ప్రత్యేక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. ఈటీవీ ఢీ విజేత బాబీ టీమ్ నృత్య ప్రదర్శన, ఇండియన్ టాప్ మెజీషియన్ ఆలీచే మ్యాజిక్ షో ఉంటాయని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సింగరేణి డే వేడుకల్లో సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు,




కార్మిక ప్రతినిధులు, పట్టణ ప్రజలు, పరిసర ప్రాంత వాసులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వేడుకలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో జిఎం(పర్స నల్) వెల్ఫేర్ ఆర్సి కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్స నల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, దీబిలీ(పర్స నల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డివై.పిఎం జి.కె.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ రీ.వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు లీది.పోస్నెట్, సేవా కోఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంపర్క్ అభియాన్ కార్యక్రమాలు

*కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*

భారతీయ మజ్దూర్ సంఘ్ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా దేశవ్యాప్తంగా కార్మిక సంపర్క్ అభియాన్ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తూ కార్మికులకు అనేక హక్కులు సాదించిన ఘనత జాతీయవాద కార్మిక సంఘం బిఎంఎస్దే అని బిఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రాంమోహన్ అన్నారు. శనివారం కొత్తగూడెం బి. ఏం. ఎస్ కార్యాలయం లో బిఎంఎస్ కార్యకర్తల సమావేశం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి. కృష్ణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బి. ఏం. ఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్, ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్ పాల్గొన్నారు. రామ్మోహన్ మాట్లాడు తూ... భారతీయ మజ్దూర్ సంఘ్ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా దేశవ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో, సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్దఎత్తున కార్మిక సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకుంటున్నారు. 1955 జూలై 23న మాన్య శ్రీ దత్తోపంత్ తెంగ్డి గారు భారతీయ మజ్దూర్ సంఘ్ స్థాపించారు. కార్మికుల సంక్షే మం, పరిశ్రమ ప్రగతి, దేశాభివృద్ధి, జాతీయవాద కార్మిక సంఘంగా రాజకీయాలకతీతంగా బి ఎం ఎస్ ను కార్మిక సంఘంగా తీర్చిదిద్దారు. ఈరోజు బిఎంఎస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉండడం కాకుండా అన్ని రంగాలలో కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతుందని పేర్కొనారు. కార్మికులలో దేశభక్తి నిర్మాణం చేస్తూ, దేశం కోసం పని చేస్తాం తగిన వేతనం సాధిస్తామనే నినాదంతో కార్మికులను ఏకం చేస్తూ, బోనస్, పెన్షన్, కరువు భత్యం, తగిన జీతభత్యాలు, సంక్షేమ, సామాజిక భద్రత తదితర కార్మిక ప్రయోజనాల కోసం నిస్వార్థంగా పోరాటం చేసి సాదించిన ఘనత బిఎంఎస్ సంఘానిదే అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య సంఘటన కార్యదర్శి టి. ఎస్. పవన్ కుమార్, వేంకట రెడ్డి, మారేపల్లి శ్రీనివాస్, బి సుందర్ రావు, టి.నరేందర్ బాబు, కాసర్ల మోహన్, తి.ఠాగూర్, అల్లి ప్రకాష్, శివకుమార్, చంద్రశేఖర్, బి. రవి, రంజిత్, వడ్డీకాసులు, రాజలింగు, నాగేశ్వరావు, దొడ్డి నిర్మల, రాకేష్, రాజేష్, బండారి వేణు, శివ తదితరులు పాల్గొన్నారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పారా లీగల్ వలంటీర్లు ప్రజలకు వారదిగా పనిచేయాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్**



*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*

పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థలకు వారధిగా నడుచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు. పారా లీగల్ వలంటీర్లకు ఒక రోజు పాటు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరం లో జడ్జి పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను, చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సేవాధికార సంస్థల విధులను, లక్ష్యాలను ప్రజలకు తెలియజెప్పి, ఏ పౌరుడు న్యాయాన్ని కోల్పోకుండా పారా లీగల్ వాలంటీర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. శిక్షణ ట్రేనర్లుగా నియమించిన న్యాయవాదులు వివిధ చట్టాల గురించి పారాలీగల్ వాలంటీర్లకు అవగాహ కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. రామారావు, శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్లుగా డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, మారపాక రమేష్ కుమార్, పాండురంగ విటల్, సాదిక్ పాషా, నరేంద్రబాబు, జీకే అన్నపూర్ణ, మహాలక్ష్మి, ఎన్ ప్రతిభా, నాగస్రవంతి, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## సిపిఎం నూతన జిల్లా కార్యదర్శి మచ్చకు అభినందనలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం మూడవ జిల్లా మహాసభలో నూతన జిల్లా కార్యదర్శిగా మచ్చా వెంకటేశ్వర్లు ఎంపిక కావడం హర్షనీయమని ఆయనకు ప్రత్యేక అభినందనలు గాని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ తెలిపారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం పార్టీ ఆధ్వర్యంలో ఉదృత పోరాటాల నిర్వహించేందుకు నూతన కార్యవర్గం నూతన కమిటీ పూనుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు జరుగుతున్నాయని పాలకులు ఎన్నికలప్పుడు ఇచ్చే హామీలను తుంగలో తొక్కుతూ ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి జిల్లా అంటే ఉద్యమాల చరిత గల గడ్డ అని వాటిని పునర్నిర్మితం చేసి పేద ప్రజల పక్షాన సిపిఎం గొంతుక కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీచర్ల కోసం కేజీబీవీ విద్యార్థినీల నిరసన

*చంద్రుగొండ ప్రభాతవార్త*

కేజీబీవీలో టీచర్లు లేరని విద్యార్థులను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ కేజీబీవీ లో టీచర్లు ధర్నాకు వెళ్లడం వలన చదువుకునే విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి టీచర్ లేకుండా పోతున్నారన్నారు. గత 12 రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగడం లేదన్నారు. 10వ తరగతి చదివే విద్యార్థులకు క్లాసులు జరగక, సిలబస్ కంప్లీట్ అవ్వక పరీక్షలు దగ్గరకు వస్తున్నాకొద్దీ విద్యార్థులకు టీచర్స్ లేక క్లాసులు జరగక ఇబ్బందులు పడుతున్నారన్నారు.దీనిపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ, దేశంలో అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం గానీ, ప్రతిపక్ష పార్టీలు గానీ కనీసం స్పందించడం లేదన్నారు. కావున ప్రభుత్వం స్పందించి టీచర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి విద్యార్థుల క్లాసులు జరిగే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్, కేజీబీవీ విద్యార్థినులు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి

**- రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

*పాల్వంచ టౌన్, - (ప్రభాతవార్త):*

భారత రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను యావత్ భారతదేశం ప్రజలు ఖండిస్తున్నారని, అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అమిత్ షా భారతరత్న అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్



విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి కేంద్ర మంత్రి అయిన అమిత్ షా, అంబేద్కర్ పై వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అని అన్నారు. అంబేద్కర్ ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అని, ఆయన యావత్ భారత దేశ ప్రజలకు ఆరాధ్యుడు అని కొత్వాల అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రం పరిగణించి, అమిత్ షా ను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే భర్తరఫ్ చేయాలని కొత్వాల డిమాండ్ చేశారు. తక్షణమే అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని కొత్వాల వెల్లడించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, మహీపతి రామలింగం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర రావు, బద్దె కిషోర్, ఎస్వీఆర్కే ఆచార్యులు, కనగాల నారాయణరావు, బాలినేని నాగేశ్వరరావు, వై. వెంకటేశ్వర్లు, జమ్ముల సీతారాంరెడ్డి, కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, కాపా శ్రీను, వాసుమల్ల సుందర్ రావు, కందుకూరి రాము, శీరీ చాంద్ పాషా, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, బాశబోయిన అశోక్, ఉండేటి శాంతివర్ధన్, కటుకూరి శేఖర్, భూక్యా గిరి ప్రసాద్, కొత్తపల్లి రవి, వీరమల్ల గణేష్, బండి నాగరాజు, సత్తార్, కొండలరావు, నగేష్, రాము, నల్లమల్ల సత్యం, ఏలూరి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 21 - (ప్రభాతవార్త):*

పండగ వాతావరణంలో గత మూడు రోజులుగా పాల్వంచ బాలుర గురుకులంలో రసవత్తరంగా కొనసాగిన స్టేట్ స్పోర్ట్స్ మీట్ 2024 ఘనంగా ముగిసింది. ఓవరాల్ ఇన్చార్జ్ సట్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ కె.వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల్లో విద్యార్థులు అంతర్జాతీయ రికార్డులు సైతం చేరుకోవడం గమనార్హం. స్వీయ పర్యవేక్షణతో అన్నీతానైన మల్టీజోనల్ ఆఫీసర్ పాల్వంచ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ కావడంతో సంబంధిత అధికారిగా మల్టీజోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు స్థానిక జోనల్ అధికారి కొప్పుల స్వరూపరాణితో సమన్వయం చేసుకుంటూ నాలుగు రోజులుగా పాల్వంచలో ఉండి స్వయంగా అన్నిఏర్పాట్లను పర్యవేక్షించారు. 15రోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీనియర్ ప్రిన్సిపాల్స్ మరియు సిబ్బందితో 19కమిటీలను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు



అందరినీ క్రీడల విజయవంతానికి చాకచక్యంగా నడిపించి శహభాష్ అనిపించారు. విద్యార్థులకు,భోజన వసతులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చారు.అలాగే స్థానికహెల్త్ సూపర్ వైజర్స్ డా.మధుబాబు,డా.సమ్మయ్యలతోపాటు స్థానిక పిహెచ్ సి డాక్టర్ల సపోర్ట్ తో ప్రథమ చికిత్స కేంద్రాన్ని క్రీడలు ముగిసేవరకు కొనసాగించారు.అటు సంస్థ అధికారులు,ఇటు జిల్లా అధికారులను మెప్పించి ప్రశాంతమైన వాతావరణాన్ని నిర్మించారు. స్థానిక ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది సేవలూ పరిపూర్ణంగా వినియోగించుకుంటు పాల్వంచ మరోసారి రాష్ట్ర స్థాయి క్రీడలకు గొప్ప ఆతిథ్యం ఇవ్వగలదని నిరూపించారు.గురుకుల సంస్థ నుండి వచ్చిన జాయింట్ సెక్రెటరి సక్కునాయక్ ఇక్కడి వసతులపట్ల సంతృప్తి వ్యక్తంచేయడమేకాకుండా జోనల్ అధికారులు కాంపాటి అలివేలు,కొప్పుల స్వరూపరాణి,విద్యారాణి,కొత్తపల్లి ప్రత్యూషల సమన్వయాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్టీజోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు,జోనల్ ఆఫీసర్స్ కొప్పుల స్వరూపరాణి, విద్యారాణి,స్థానిక ప్రిన్సిపాల్ పివియన్ పాపారావు,ఖమ్మం డిసిఓ రాజ్యలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ అన్వేష్,యన్.నాగేశ్వరరావు ,సీనియర్ ప్రిన్సిపల్స్ డా.కందాల లిల్లీ,ఎం.పద్మావతి, గంటేల సునీత,యస్పిరాజు, మాదాసు స్వరూపరాణి,తుమ్మల విజయదుర్గ, ఐనాల సైదులు,ఫికల్ డైరెక్టర్స్ వెంకట్రెడ్డి,బాలసుందరం ఇనోక్,భాస్కర్ గౌడ్,ఆదిబాబు, నిరంజన్,యల్. రమేష్,వంగా రవి,అల్లూరి వామన్,కె.శ్రీధర్,శీలం క్రిష్ణారెడ్డి,వంకాయలపాటి వెంకటేశ్వర్లు,పూసపాటి సరోజ, సిహెచ్.కవిత, ప్రీతి, కుసుమ, హరీ నవీన్, బి.లక్ష్మా, జమ్ముల చంద్రశేఖర్, రామకృష్ణ,రంగారావు,ప్రసాదరావు,రాజేశ్వరరావు, యస్కె.పాషా,తదితరులు పాల్గొన్నారు.

# హోమియో వైద్యులు గోపాలరావుకు ఘన సన్మానం ..

**- పాతికేళ్ల వైద్య సేవలకు వీడ్కోలు..**

**- మాస్టర్ ఇ.కె సంస్థ ఆత్మీయ సమ్మేళనం**

*కొత్తగూడెం టౌన్, - (ప్రభాతవార్త):*

మాస్టర్ ఇ. కె వైద్యాలయంలో ప్రముఖ హోమియో వైద్యులు గోపాలరావు అందించిన సేవలు అనిర్వచనీయమని పలువురు పేర్కొన్నారు. కొత్తగూడెం లోనే మాస్టర్ ఇ. కె ఆధ్యాత్మిక సేవా సంస్థ నిర్వాహకులు అంబారుఖాన శ్రీధర గోపాలరావు, సంస్థ ప్రధాన కార్యాలయం విశాఖపట్నం వెళుతున్న సందర్భంగా శుక్రవారం రాత్రి ఆ సంస్థ సభ్యులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మాస్టర్ గారి ఆదేశానుసారం ఉచిత వైద్య సేవలను వేలాది మందికి అందించారని కొనియాడారు. కరోనా సమయంలో కూడా భయపడకుండా వైద్యం చేయడమే కాకుండా, సభ్యుల ఇండ్లకు సైతం వెళ్లి వైద్య సేవలు అందించారన్నారు. సంస్థ కోసం







అనేక త్యాగాలు చేశారన్నారు. అనేక రకాల మొండి వ్యాధులను తగ్గించుకున్న వారు మాట్లాడుతూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ.. గత 40 ఏళ్లుగా సింగరేణి సంస్థలో ఉద్యోగం నెరవు పుకుంటూనే వైద్య సేవకు మాస్టర్ గారు కల్పించిన అవకాశాన్ని, కుటుంబ సభ్యుల సహకారంతో సద్వినియోగం చేసుకున్నానన్నారు. మాస్టర్ ఇ. కె ఆధ్యాత్మిక సంస్థ అభ్యున్నతికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాస్టర్ గారి పిలుపుమేరకు తాము విశాఖపట్నం వెళుతున్నట్లు చెప్తూ ఒకింత బావో ద్వేగానికి నికి లోనయ్యారు. అనంతరం గోపాలరావు పద్మిని దంపతులను శాలువాలతో సత్కరించి, పూలమాలలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారిలో ఆవుల శ్రీకాంత్, కమల, సుబ్బారావు, మొక్కల వెంకటయ్య, సుగుణారావు, శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్య, కోటేశ్వరరావు, నాగమణి, పద్మ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వారి కుమారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, మిత్ర బృందం సభ్యులు లత, శిరీష, సునీత,రమాదేవి, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు అనంతరం సభ్యులు అన్న ప్రసాదాలను స్వీకరించారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 21 - (ప్రభాతవార్త):*

స్థానిక పాల్వంచ పట్టణం లోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవమును అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. నేతాజీ గారి ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణాన్ని పాఠశాలలో గణితమును బోధించే ఉపాధ్యాయులు అయినటువంటి గంగాధర్ గారు, ప్రభాకర్ గారు, రామకృష్ణ గారు, సృజన గారు మరియు వాణి గార్లు అత్యంత సుందరంగా గణిత శాస్త్ర నమూనాలతో అలంకరించారు. శ్రీనివాస రామానుజన్ గారి చిత్రపటమును ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల సీఆర్వో కె. మురళి కృష్ణ గారు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలంకరణ చేసి ఘనంగా అంజలి ఘటించారు. తరువాత పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు అందరూ పూలతో గణ నివాళి అర్పించారు. తరువాత పాఠశాలలో విద్యార్థులందరికీ విజ్ఞాన ప్రశ్నావళి, చిత్రలేఖనం మరియు గణిత నమూనా సంబంధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం పాఠశాలలో గణిత శాస్త్రమును బోధించే ఉపాధ్యాయులకు గణ సన్మానం చేసారు.

# డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేసిన కోనేరు



*కొత్తగూడెం, డిసెంబర్ 21 - (ప్రభాతవార్త):*

ఈరోజు కొత్తగూడెం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్లోని ఆటో కార్మిక సోదరులకు ఆటో డ్రైవర్లకు ఈరోజు కోనేరు ట్రస్ట్ ద్వారా వారికి కాకి చొక్కాలు పంపిణీ చేయడం జరిగింది .ఆటో డ్రైవర్ అందరికీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) వారికి కాకి చొక్కాలు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి రాంబాబు గారు మరియు ఆటో యూనియన్ నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు


# యాచకుడికి ప్రథమ చికిత్స చేసిన కిరణ్

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 21 - (ప్రభాతవార్త):*



కొత్తగూడెంలో ఫుట్ పాత్ పై దుర్భర జీవనం సాగిస్తున్న రాంబాబు అనే వ్యక్తి కాళ్ళకు ఇన్ఫెక్షన్ వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో కిరణ్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్ కిరణ్ కుమార్ గండికోట ప్రాథమి కవైద్య చికిత్స అందేలా చూడడమే కాకుండా శ్రీ ఉషా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యానికి నిర్భాగ్యుని పరిస్థితి వివరించి నెలకు సరిపడా ఖరీదైన మందులను ఉచితంగా అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. ఉచితంగా ప్రాథమిక వైద్య చికిత్స అందించిన శ్రీ ఉషా మల్టీ స్పెషాలిటీ వైద్యునికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి దీన స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడానికి , మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని కిరణ్ కుమార్ గండికోట కోరారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు.. ఎస్సై మధుబాబు



బోనకల్. ప్రభాతవార్త,,

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్, యాంటీ నార్కోటిక్ కమిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల సేవ కం, దుష్ఫలితాలపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ.. మారక దవ్యాల సేవనం వలన కలిగే దుష్ఫలితాలను వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడవద్దని, వాటికి అలవాటు పడితే ఆరోగ్యపరంగా, వ్యక్తి పరంగా, కుటుంబ పరంగా, ఆర్థికపరంగా, సామాజికపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పొగాకు, గుట్కా, మద్యపానం లాంటి వాటికి అలవాటు పడితే వాటికి బానిసలుగా మారి ఎంతో విలువైన జీవితాన్ని కోల్పోతారని అన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, స్నేహితులు ఎవరైనా మాదకద్రవ్యాల ఉచ్చులో చిక్కుకుంటే పెద్దలకు తెలియజేయాలని అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి ప్రిన్సిపాల్ నళిని శ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు విజయ్ కుమార్, కొండలరావు లు విద్యార్థులతో మాట్లాడారు. సమయపాలన, నిరంతర ప్రయాణం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జె జోన సన్ బాబు, యాంటీ నార్కోటిక్ కౌన్సిలర్లు వీ.రామకృష్ణ, పి. లక్ష్మీకాంతం, ఏ తిరుపతిరావు, జి ప్రియ కుమార్ రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, పోలీస్ శాఖ సిబ్బంది, ఎఫర్ట్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## అమిత్ షా పై చర్యలుతీసుకోవాలి.: అఖిలపక్షం



మధిర డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పై వెంటనే చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు డిమాండ్ చేసాయి. శనివారం మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో కార్యచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఐ జిల్లా సమితి నాయకులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత పార్లమెంటరీ మార్గదర్శి డా.బి.ఆర్ అంబేద్కర్ ను అవమానకర రీతిలో లోక్ సభ వేదికగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిషాను వెంటనే మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిలపక్ష రాజకీయ పార్టీలతో పాటు నియోజకవర్గ కేంద్రంలోని విద్యావంతులు మేధావులు ఉద్యోగ ఉపాధ్యాయులు ఈ అంశాన్ని తీవ్రంగా ఖండించాలని, ప్రజల డిమాండ్ గా కేంద్రానికి తెలియజేసేందుకుగాను ఆదివారం పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి ప్రధాన వీధుల మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ కాంగ్రెస్ నాయకులు అన్ని వర్గాలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, నాయకులు తలపోలు రాధాకృష్ణ, పల్లికంటి వెలసన్, పెంటి వెంకటరావు, కాంగ్రెస్ నాయకులుఅద్దంకి రవికుమార్, రామారావు, జహంగీర్ శ్రీను, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## 22న మండల కేంద్రం లో నిరసన, ప్రదర్శనలను జయప్రదం చేయండి

బోనకల్. ప్రభాతవార్త,,

అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెంమంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఐ, సిపిఐ (ఎం) మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కిలారి సురేష్ లు డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో సిపిఐ, సిపిఐ (ఎం), ఇతర వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలు, ప్రజాతంత్ర వాదులు 22న నిరసన కార్యక్ర మంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష జిల్లా నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, తోట రామాంజనేయులు దొండపాటి నాగేశ్వరరావు, తూము రోషన్ కుమార్ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

బోనకల్, ప్రభాతవార్త,,



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, సర్వేలో ఎటువంటి తప్పులు లేకుండా చూసుకోవాలని, సర్వే త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్.ఎస్. ఏ.పి అశాలత అధికారులను ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని రావినూతల, పెదబీరవల్లి గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వేను ఆన్లైన్ డేటా నింపేటప్పుడు తప్పులు చేయొద్దని అధికారులకు సూచించారు. సర్వే చేసేటప్పుడు కుటుంబ సభ్యుల వివరాలు ఏమైనా తప్పులు ఉంటే సరి చేయాలని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శులకు త్వరగా సర్వే పూర్తి చేయుటకు పలు సూచనలు జారీ చేసినారు. ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, రావినూతల పంచాయతీ కార్యదర్శి డి.వినోద్ కుమార్, పెద్ద బీరవల్లి పంచాయతీ కార్యదర్శి టి.రాము గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో క్లాసులు చెప్పించాలని ఎంఈఓ కి ఆదేశం

ముదిగొండ ప్రభాత వార్త



డిసెంబర్ 21విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా విద్యాధికారి సోమ శేఖర్ శర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జెడ్పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు.విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థులకు బోధిస్తున్న అంశాలపై ఆరా తీశారు.ప్రత్యేకంగా 9వ,పదవ తరగతి విద్యార్థులకు బోధన చేశారు అలాగే పాటశాల ఆవరణలోని టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సమగ్ర శిక్షా సమ్మెలో కస్తూర్బా పాఠశాల టీచర్లు ఉన్నందున కస్తూర్బా విద్యార్థినులకు క్లాసులు మిస్స్ అవ్వకుండా మండల విద్యాధికారి రమణయ్య, న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మైత్రి, ఉపాధ్యాయులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి కస్తూర్బాలోని విద్యార్థినులకు సబ్జెక్టుల వారీగా బోధన చేయాలని న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను ఆదేశించారు. వారి వెంట మండల విద్యాధికారి రమణయ్య తదితరులు ఉన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



బోనకల్.ప్రభాతవార్త,,

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికను మండల విద్యాశాఖ అధికారి దామాల .పుల్లయ్య గారు శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో జరిగే విద్యామహాసభలు జయప్రదం కావాలని అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు గురించి కూడా మహాసభల్లో చర్చించాలని అన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దా బాబు మాట్లాడుతూ మూడు రోజులు పాటు నల్గొండ పట్టణంలో జరిగే టీఎస్ యుటిఎఫ్ స్వర్ణోత్స వ ఆరవ మహాసభ సందర్భంగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం గురించి తీసుకోవలసిన వివిధ పోరాటాల గురించి చర్చించనున్నట్లు తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ నల్లగొండలో జరిగే ఈ మహాసభల్లో అత్యధిక మంది ఉపాధ్యాయులు పాల్గొని మహాసభను విజయవంతం చేయవలసిందిగా ఉపాధ్యాయ లోకా నికి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యక్షురాలు బి.సౌభాగ్య లక్ష్మి, మండల నాయకులు పి. నరసింహారావు, చిట్యాల. కోటేశ్వరరావు,ఏ. నాగేంద్ర టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగ మహేష్,బి. శ్రీనివాసరావు, జి .శ్రీనివాసరావు జల్లా .సత్యనారాయణ, ప్రమీల, సరస్వతి, జ్యోతి, గౌసుద్దీన్, కృష్ణకుమారి, హరికృష్ణ, ప్రసాద్, స్వరూ ప ఉపాధ్యాయులు పడిగేల. రవి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆహారోత్సవం

బోనకల్.ప్రభాతవార్త,,



తెలంగాణ ఆహారోత్స వాన్ని ప్రాథమిక పాఠశాల పెద్ద బీరవల్లి పాఠశాల నందు శనివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో కలిసి సామూహిక భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు జి. రామకృష్ణ, జల్లా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభాపాటవాలను పెంపొందించేందుకు తల్లిదండ్రులు తమ వంతు సహకారం అందించాలని విద్యార్థులు శారీరకంగా మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే వారు చదువులో కూడా చురుకుగా వ్యవహరిస్తారని పోషకాహారం ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల యొక్క ప్రతిభాపాటవాలను తల్లిదండ్రుల సమావేశంలో ప్రదర్శింపజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏపీసీ చైర్మన్ మహబూబి, గ్రామపంచాయతీ కార్యదర్శి పి. రాము, ఫీల్డ్ అసిస్టెంట్ గోపి లీల, పదవి విరమణ ఉపాధ్యాయులు పివి అప్పారావు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఖమ్మంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల భారీ ర్యాలీ...

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 21 (ప్రభాత వార్త**

సీఎం మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో , భారీ ర్యాలీ నిర్వహించారు. ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రం నుండి జడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం గా ఏర్పడి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగసంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ టీ తాగే లోపు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఒక్క సంతకంతో వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.టీ కప్పులు చేత పట్టుకొని నినాదాలు ఇస్తూ మానవహారం నిర్వహించారు. సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేపట్టిన నాటి నుండి ఈరోజు వరకు ఇద్దరు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని ,అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. తక్షణమే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీ లో లో పాల్గొన్న టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరాస్వామి, అడిషనల్ జనరల్ సెక్రటరీ అనిల్, ఉపాధ్యక్షులు సాంబశివరావు, ఇస్మాయిల్,వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ నిర్మల, జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కోశాధికారి రాణి, కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, సురేష్ ,భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూఇరా లో ఆంగ్ల భాషా పటుత్వం పై సదస్సు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 21, (ప్రభాత వార్త:**

కేరళకు చెందిన ఆంగ్ల భాషా నిపుణులు, ఆన్లైన్ కోర్సులను బోధించడంలో దిట్ట అయిన అన్నపూర్ణి అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ట్రైనర్గా వ్యవహరిస్తున్నారు. ఖమ్మం లోని న్యూఇరా విద్యాసంస్థల ఉపాధ్యాయులకు"సందర్భోచితంగా ఆంగ్ల భాషను శక్తివంతంగా మాట్లాడం ఎలా" అనే అంశంపై విపులంగా సంభాషించారు.ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం అనేది సానుకూల ముద్ర వేయడమే కాకుండా మీ విలువ , నమ్మకాన్ని కూడ తెలియజేస్తుంది అని అన్నారు. బలమైన, క్లుప్తమైన భావప్రకటనకు నైపుణ్యం ఎంతో అవసరం అని, ప్రతి స్పందన ముందుగానే అంచనా వేయడానికి మీకు సమయం ఉన్నప్పుడు మిమ్మల్ని మీరు స్పష్టంగా వ్యక్తపరచడం చాలా సులభం అని అన్నారు. ఇక్కడ ఉపాధ్యాయులకు వృత్తిపరమైన శిక్షణ ఇవ్వడం ఎంతో సంతోషమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరక్టర్ డా++ పి. భూమేశ్వరరావు పాల్గొన్నారు.



## వేగా జ్యువెలరీ ఎగ్జిబిషన్ కమ్ సేల్ ప్రారంభించిన మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 21 (ప్రభాత వార్త**

ఖమ్మం నగరంలోని హోటల్ గ్రాండ్ గాయత్రినందుః శుక్రవారంఏర్పాటుచేసినవేగా జ్యువెలరీ ఎగ్జిబిషన్ కమ్ సేల్ను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజరాంబ్రహ్మం గార్లు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన బంగారము వెండి ఆభరణములను అందిస్తూ అందరి ఆదరభిమానాలు పొందిన వేగా జ్యువెలర్స్ ప్రత్యేకమైన డైమండ్ మరియు బంగారు ఆభరణాల అమ్మకలను ఖమ్మం లో గ్రాండ్‌లెస్ట్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ కమ్ సేల్ ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ రెండు రోజులు (21వ 22వ తేదీలలో మాత్రమే)జరిగే ఎగ్జిబిషన్ను ఖమ్మం నగర,పరిసరప్రాంతాలలోని ప్రజలు లక్కీ డ్రా విజేత గోల్డ్ కాయిన్ గెలుచుకునే అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్,వేగా యాజమాన్య, సిబ్బంది ఉన్నారు.




## మా పల్లె రుచులుహోటల్ ను ప్రారంభించిన తుమ్మల యుగేందర్

**ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 21 (ప్రభాత వార్త**

నగరంలోని 5వ డివిజన్ ఖా నాపురంలో సంబద్రి బ్యాంక్ ఎదురుగా మా పల్లె రుచులు హోటల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మా పల్లెరుసులు ప్రొప్రైటర్ అఫ్రోజ్ జావిద్ మాట్లాడుతూ... ఖమ్మం నగరంలో ఆదిత్య థియేటర్ పక్కన ఒక బ్రాంచ్ ను ప్రారంభించి ఆరు నెలలు అవుతుందని, రెండో బ్రాంచ్ ను కానాపురం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రోపరేటర్ జావీద్ ప్రభాత వార్త కు తెలిపారు. తమ హోటల్ లో నగర ప్రజల అభిరుచులు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఖమ్మం నగరంలో రెండవ బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం పట్ల హర్ష వ్యక్తం చేశారు.



## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను భర్త చేయాలి భూక్య చిన్నయ్య నాయక్

**రఘునాథపాలెం డిసెంబర్ 21 (ప్రభాత వార్త**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే భర్త చేయాలని, మంత్రిగా కొనసాగే అర్హత లేదని రఘునాథపాలెం మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ భూక్య చిన్నయ్య నాయక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నయ్య నాయక్ మాట్లాడుతూ... కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్



పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు.. 2026 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.

## బేబీ మూన్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 21, (ప్రభాత వార్త:**

బేబీమూన్ హై స్కూల్లో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు. ఆనందాత్సవాలతో జరిగాయి. తొలిత బేబీ మూన్ కరస్పాండెంట్ కేస వీరన్న క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు



తెలియజేశారు. సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని పాఠశాల లో విద్యార్థులు నృత్యాలు ప్రదర్శించారు. మేరీ మాత గొల్లలు వేషధారణలతో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేస వీరన్న మాట్లాడుతూ క్రిస్మస్ పర్వదినం ప్రపంచ మొత్తానికి గొప్ప పండుగని తెలిపారు. మేరీ మాత గర్భఫలం ద్వారా ఏసుప్రభు జన్మించి లోకమంతటికి రక్షణ కల్పించారని తెలియజేశారు. ఏసుప్రభు బోధనలో సర్వమానవాళికి మార్గదర్శనం అన్నారు. శాంతి సమాధానం ఆత్మీయత ఏసుప్రభు బోధనలు నుంచి మనకు తెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కేస భాస్కర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరగాలి

### -విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించిన డీడీ మణెమ్మ

**దుమ్ముగూడెం,(ప్రభాతవార్త :**

భద్రాచలం ఐటిడిఏ డీడీ మణెమ్మ శనివారం దుమ్ముగూడెం మండలంలోని గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను శనివారం ఆమె



సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు బోధన చేయాలని సూచించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో సమావేశమై వారి సామర్థ్యాలను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం సోమశేఖర్ పలువురు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల లో బాల సైంటిస్టుల ఇన్ స్పైర్

## వెల్లివిరిసిన చిన్నారుల సృజనాత్మక

## అణువు నుంచి అంతరిక్షం దాకా ఎగ్జిబిట్స్ ప్రదర్శ

## ముఖ్య అతిథిగా హాజరైన డి ఎం అండ్ హెచ్ ఒ కళావతి బాయి

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 21, ప్రభాత వార్త: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇన్ స్పైర్ 2024... చిన్నారుల మేధస్సును చాటి చెప్పింది. సృజనాత్మకతతో అణువు నుంచి అంతరిక్షం దాకా 200 పైగా ఎగ్జిబిట్స్ ఇన్స్పైర్లో ప్రదర్శించారు. అంతరిక్ష యానం, పర్యావరణ పరిరక్షణ, సోలార్ ఎనర్జీ, ఆహారము, రవాణా రంగం, సౌర కుటుంబం, వాతావరణ మార్పులు, దేవాలయాలు, మానవ శారీరక వ్యవస్థ, అంతర్భాగాలు, వ్యవసాయం, తదితర అంశాలలో విద్యార్థులు పలు రకాల ఎగ్జిబిట్స్ రూపొందించి ప్రదర్శించారు. ఈ ఇన్ స్పైర్ ఎక్స్ పోలో ముఖ్యంగా చిన్నారి లౌక్య కోల్ మైన్స్ ఎగ్జిబిట్ ను, అభయ్ కృష్ణ హైడ్రాలిక్ బ్రిడ్జ్, కీర్తన అయోధ్య రామ మందిరం ఎగ్జిబిట్ ను, మనీష్ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థను, నిరూప ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ వ్యవస్థను, ఆద్య హెరిటేజ్ ఆఫ్ హైదరాబాద్, ప్రణీత వాయు కాలుష్యం ఎగ్జిబిట్ ను, దియా ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థను, ఉత్కర్ష్ సోలార్ వ్యవస్థను, దీపక్ లేయర్స్ అండ్ సాయిల్స్, మోక్షిత్ కృష్ణ స్టేట్ అండ్ క్యాపిటల్స్ ఎగ్జిబిట్ ను, దక్ష్ స్మార్ట్ సిటీస్, హేయన్ష స్మార్ట్ విలేజెస్ ఎగ్జిబిట్స్ , ప్రజ్ఞ గ్యాస్ లీకేజీ ప్రాజెక్టు,దిత్య శివన్య క్లైమేట్ చేంజ్ వ్యవస్థ ను ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిట్స్ అందరినీ అబ్బురపరిచాయి, ఎల్కేజీ, యూకేజీ చిన్నారుల నుండి మొదలుకొని ఐదో తరగతి విద్యార్థుల వరకు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సందర్శించి విద్యార్థులను ప్రశంసించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అధ్యక్షతన జరిగిన ఇన్ స్పైర్ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఎం అండ్ హెచ్ ఒ కళావతి బాయి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికితీయడానికి ఈ ఎక్స్ పోలు దోహదపడతాయన్నారు, ఈ ఎక్స్ పోలో విద్యార్థులు అన్ని రకాల వైజ్ఞానిక అంశాలలో నమూనాలను తయారుచేసి వారి మేధస్సును తెలియజేశారని తెలిపారు. చిరుప్రాయం నుంచి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేల ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం హర్షనీయమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడ సాంస్కృతిక, వైజ్ఞానికా ఒలంపియాడ్ ,మహనీయుల పర్వదినాలు, స్కూల్ డే ఇన్ స్పైర్ లతో, విద్యార్థులను నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# నేడు సినీ సంగీత విభావరిని విజయవంతం చేయండి

## సంస్థ అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త: పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గం.కు భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంస్థ అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తం రావు శనివారం విలేకరుల సమావేశంలో కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవి , ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాని కార్యదర్శి మెంతుల శ్రీశైలం , డాక్టర్ నంబూరి కనకదుర్గ (ఎంఏబిఈడి ) , అడ్వకేట్ జిల్లా లక్ష్మీనారాయణ , నెలనెలా వెన్నెల శ్రీ సుబ్రహ్మణ్యం కుమార్ లను ఆహ్వానించడం జరిగిందని సంస్థ అధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు తెలిపారు. ఈ సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయకులు ఆదిరాజు పురుషోత్తం , రెల్లి పున్నయ్య , ఎస్వీ రమణ , ఆకుల గణపతి రాజు , సత్యానందం , ప్రకాష్ , శ్రీమతి వంజా మాలతి , సుధారాణి , శ్రీదేవి ల చే చక్కని సుమధురమైన ఘంటసాల సినీ గీతాలు ఆలపించబడతాయని తెలిపారు . కావున కళాభిమానులు , కళాపోషకులు , ఘంటసాల ఫాలోవర్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు



# త్రివేణి లో మాథ్స్ ఎగ్జిబిషన్

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 21, ప్రభాత వార్త: ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ జరిగింది. డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో జరుగుతున్న మ్యాథ్స్ ఫెస్ట్ లో భాగంగా శనివారం మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన అనేక రకాలైన వర్కింగ్ మోడల్స్ ని ప్రదర్శించారు పైథాగరస్ సిద్ధాంతాన్ని వివరిస్తూ, వర్గములను వర్గమూలాలను, ఘన దీర్ఘ సమీకరణాల యొక్క మూలాలు వివరణలతో కూడిన వివిధ రకాలైన వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థిని విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. 350 పైగా విద్యార్థులు ఈ గణిత శాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు రాంబాబు, నవీన్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థులు చేసిన ప్రాజెక్టులపై పలు సూచనలు చేశారు.ఈ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూలమని విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే అద్భుతమైన శాస్త్రమని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణిలో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు, ఎల్లప్పుడూ పదును పెడుతూనే ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# రెజొనెన్స్ శ్రీనగర్ లో నేషనల్ మ్యాథ్స్ డే వేడుకలు

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 21, ప్రభాత వార్త: స్థానిక శ్రీనగర్కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో ప్రపంచమంతటితో జయహో భారత్ అనిపించిన ప్రపంచ గణిత మేధావి, గణిత మార్గదర్శి, భారత ముద్దు బిడ్డ శ్రీనివాస రామానుజన్ జన్మదినం సంధర్భంగా జరుపుకొనే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో భాగంగా వారి




చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్రావు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ యొక్క గొప్పతనాన్ని, వారి పరిశోధనలను తెలియజేస్తూ, వారి అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగరవేసిన మహా గణిత మేధావి అని అన్నారు. శ్రీనివాస రామానుజన్ అతి పేద కుటుంబంలో జన్మించి గణితంలో ఎన్నో పరిశోధనలు చేసి 32 సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ గణిత మేధావిగా ఉన్నతమైన వ్యక్తిగా ఎదిగారని చెబుతూ, రెజొనెన్స్ శ్రీనగర్లో గణితం పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంపొందిస్తూ నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలియజేస్తూ మ్యాథ్స్ ఇష్టంగా నేర్చుకుని పట్టు సాధించడం వలన ఇతర సబ్జెక్టులను తేలికగా నేర్చుకుంటూ కొత్త ఆవిష్కరణలు చేయుటకు మరియు పిల్లల అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో చెప్పి వారిని ఉత్సాహ పరచడం జరిగినది. విద్యార్థులకు మరియు మ్యాథ్స్ ఉపాధ్యాయ బృందానికి మ్యాథ్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# సర్వజ్ఞలో ఘనంగా గణిత దినోత్సవం

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 21, ప్రభాత వార్త: ఖమ్మం వి.డి.వోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో ఘనంగా శ్రీనివాసరామానుజన్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా పాఠశాల డైరెక్టర్లు కార్యక్రమాన్ని ప్రారంబించారు. తదుపరి శ్రీనివాసరామానుజన్ చీరపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. దీనిలో భాగంగా విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ టెస్ట్, మార్స్ ఎకో క్విట్, గణిత శాస్త్రానికి సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. డైరెక్టర్ నీలిమా మాట్లాడుతూ గణిత శాస్త్రం సకల శాస్త్రాలన్నింటికి తలమానికమని, చదువులకు పరీక్షలకే కాకుండా నిత్య జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉందని అన్నారు . డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్రకుమార్ మాట్లాడుతూ శ్రీనివాసరామానుజన్ లో ఆసాధారణంగా దాగి ఉన్న అంతరీ. దృష్టి, అతణ్ణి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా నిలబెట్టింది. గణితం మన జీవితంలో ఒక భాగమైంది. గణితం గురించి తెలియకుండానే ప్రతి చోట గణితం యొక్క ఉపయోగం ఉంటుందని, ప్రతి వస్తువును మనః లెక్కించకుండా ఉపయోగించడం అనేది జరగదు. ప్రపంచం గణితం చుట్టూనే తిరుగుతుంది. గణితం లేకుండా మన జీవితాలను ఊహించుకోవడం అనేది “ఒడ ఉన్న ప్రయాణం లేని నావ లాంటిదిఖి అని విద్యార్థులకు వివరించారు...ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.






# అమిత్‌షాను మంత్రిపదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలి

**- డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై అనుచితవ్యాఖ్యలు చేస్తే సహించం**

**- మణుగూరు మండల మాలమహానాడు నాయకులు**

మణుగూరు,(ప్రభాతవార్త, డిసెంబర్ 21 : భారతరాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై ఎవరైనాసరే అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని మణుగూరు మండల మాలమహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ప్రపంచ మేధావి, భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పట్ల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచితవ్యాఖ్యలకు నిరసనగా



శనివారం మండల మాలమహానాడు ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అందరూ దేవునిలా కొలుస్తుంటే అటువంటి దేవునిపై కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా అనుచితవ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని, తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తొలుత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు సంఘం నాయకులు బూర్గుల సతీష్, వేర్పుల నరేష్, పీర్నాకి నవీన్, దాసరి పార్వతి, బూర్గుల సంజీవరావు, మద్దెల భద్రయ్య, దాసరి ఏసురత్నం, వేమూరి రఘు, పప్పుల మణిబాబు, ఉల్లోజు బాబు, సీహెచ్.రామకృష్ణ, జెట్టి కొండల్‌రావు, కోట సాయికుమార్, తడికల ప్రతాప్, సీహెచ్.మహేష్, కర్రి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసహాయం

మణుగూరు,(ప్రభాతవార్త, డిసెంబర్ 21 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ప్రైవేటు, సింగరేణి సెక్యూరిటీగార్డుల ఆధ్వర్యంలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన ప్రైవేటు సెక్యూరిటీగార్డు పొదుపుగంటి రమేష్ కుటుంబానికి ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా శనివారం రూ.1,25,400ల ఆర్థికసహాయాన్ని అందజేశారు. అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న మరో ఇద్దరు ప్రైవేటు సెక్యూరిటీగార్డులు కేఆర్‌కే.రాజు, కె.రామకృష్ణలకు ఒక్కొక్కరికి రూ.15వేల చొప్పున రూ.30వేలను సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, మేకల ఈశ్వర్, పీవీ రాంబాబు, విశ్వాస్ వెల్ఫేర్‌సొసైటీ వ్యవస్థాపకులు ఎస్డీ.నాసర్‌పాషా, మంగీలాల్, జిమ్మేదార్ల దశరథం, రాములు, జగన్‌నాయక్, ప్రైవేటు సెక్యూరిటీ సూపర్వైజర్లు రాంఅవతార్, డి.సుధాకర్, షేక్ రబ్బానీ, టి.సుధీర్, వి.శ్రీనివాస్, ఎన్.సుధాకర్, జె.నర్సింహారావు, ఏ.ప్రవీణ్, వీరబాబు, సంతోష్, సాయిరాం, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో కొత్త ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలి

**- మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు,(ప్రభాతవార్త, డిసెంబర్ 21 :



మణుగూరు మండల కేంద్రంలో నూతనంగా ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కొమరారం నుంచి గుండాల వయా సెట్టిపల్లి మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

## ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

మణుగూరు,(ప్రభాతవార్త, డిసెంబర్ 21 : మణుగూరు పట్టణంలోని బాపూజీనగర్‌లో మాదిగజేఏసీ రాష్ట్ర ప్రచారకార్యదర్శి సిద్దెల తిరుమలరావు ఆధ్వర్యంలో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రీస్తు జన్మసందేశాన్ని చాటే పశువులపాక, నక్షత్రంతో పాటు రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించిన ఆవరణంలో వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాంతియుత సహజీవనమే క్రీస్తు సందేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేహాన్య, ఆనంద్, బోయిళ్ల రమణయ్య, చావలమడుగు అంజయ్య, గంగాధర్, మహరాజ్, పి.రాజు, కె.వేణు తదితరులు పాల్గొన్నారు.



## వితంతు మహిళలకు చీరెల పంపిణీ

మణుగూరు,(ప్రభాతవార్త, డిసెంబర్ 21 :



మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త, అడ్వకేట్ కర్నె రవి శనివారం సాంబాయిగూడెం గ్రామంలో వితంతు మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. క్రిస్మస్ సందర్భంగా తన స్నేహితుడు మహేందర్‌రెడ్డి సహకారంతో సాంబాయిగూడెం చర్చ్‌లో వితంతు మహిళలకు చీరెలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతమ్మ, ఉపసర్పంచ్ పెంటుమియా, తాజ్‌దీప్ జేమ్స్, హనుమంతు, యవనతా తదితరులు పాల్గొన్నారు.

## మ్యాథమ్యాటిక్స్‌డే

మణుగూరు,(ప్రభాతవార్త, డిసెంబర్ 21 :



మణుగూరు మండలంలోని గుట్టమల్లారం గ్రామంలో గల శ్రీచైతన్య పాఠశాలలో శనివారం మ్యాథమ్యాటిక్స్‌డే వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు గణితానికి సంబంధించిన ఫార్ములాస్‌తో ముఖచిత్రాన్ని ఎంతో అద్భుతంగా ముగ్గులు వేసి రంగులు అలంకరించారు. అనంతరం వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం యుగంధర్, డీన్ భాస్కర్‌రెడ్డి, సీబ్యాచ్ ఇన్‌చార్జి కొమరయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

అశ్వాపురం, డిసెంబర్ 21, (ప్రభాతవార్త.



రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం మండల పరిధిలోని సీతారాంపురంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల కథనం మేరకు మణుగూరు నుండి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో దానిపై ప్రయాణిస్తున్న ఎటపాక మండలానికి చెందిన సాయి చరణ్ (24) అక్కడికక్కడే మృతి చెందగా, బైక్ పై వెనకాల కూర్చున్న ఇద్దరి యువతులకు స్వల్ప గాయాలు అయ్యాయి. అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108లో మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఆర్టీసీ బస్ డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## సెమీక్రిస్మస్ సెలబ్రేషన్స్

మణుగూరు,(ప్రభాతవార్త, డిసెంబర్ 21 :



మణుగూరు మండలం సంతోష్‌నగర్ గ్రామంలో శనివారం సెమీక్రిస్మస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. తొలుత క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కేక్ కట్‌చేసి క్రైస్తవులం దరికీ శుభాకాంక్షలు తెలిపారు. లోకరక్షకునికి ఆత్మీయస్వాగతం పలికారు. ప్రభువును కొలుస్తూ కీర్తనలు ఆలపించారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బదుగు ప్రభాకర్, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్యలు పాల్గొని మాట్లాడారు. లోకరక్ష కుడు యేసుప్రభు దీవెనెలు ప్రజలందరిపై ఉండాలని, క్రీస్తు చూపిన మార్గంలో అందరూ సత్ప్రవర్తనతో మెలగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మయ్యా దేవకరుణ, బదుగు దేవకరుణ, దామల్ల స్వరూపారాణి, వేర్పుల స్వరూపారాణి, బేతం సువర్ణ, వేర్పుల కల్పన, వేమూరి శైలజ, మేకల సంధ్య, దొడ్డి లక్ష్మి, చింతమల్ల తిరుపతమ్మ, బూర్గుల సునీత, బూర్గుల రజిత, బూర్గుల కల్పన, పెరుమాళ్ల శ్రీకళ, వేర్పుల కవిత, నక్కా అశ్విని, స్వేచ్ఛ, సుప్రజ తదితరులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా సర్వే నిర్వహించాలి

**డిఎల్పిఓ సుధీర్ కుమార్**

పినపాక (ప్రభాతవార్త డిసెంబర్ 21. మండలం పరిధిలో గల గ్రామపంచాయతీలో గత కొద్ది రోజుల నుంచి నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పగడ్బందీగా ఎలాంటి తప్పులు లేకుండా యాప్ లో నమోదు చేయాలని డి ఎల్ పి ఒ సుధీర్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన శనివారం దుగినేపల్లి, సీతంపేట గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను స్వయంగా పరిశీలించారు.ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులు,ఖాళీ స్థలం సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు.అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి విడతలో లబ్ధి పొందేవిధంగా చూడాలని తెలిపారు.గ్రామంలో పలువురి ఇళ్లకు వెళ్లి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు.ఏ ఒక్క దరఖాస్తూ వదలకుండా సర్వే చేయాలని ఆదేశించారు. అనంతరం దుగినేపల్లి గ్రామపంచాయతీని పరిశీలించి పంచాయతీ కార్యాలయంలో గల పలు రికార్డులను పరిశీలించారు. కారోబార్లతో డిఎల్పిఓ స్వయంగా మాట్లాడారు. శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎంపీఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీలు సంధ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిజం వైపు చూస్తున్న ప్రజలు..

## ఆదివాసి, దళిత సమస్యలపై ఉద్యమించాలి .. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు వెంకట్





*ఇల్లందు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:*
ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కమ్యూనిజం వైపు చూస్తున్నారని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బి.వెంకట్ అన్నారు. సీపీఎం జిల్లా 3వ మహాసభలు శనివారం రెండవ రోజు ఇల్లందులో కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు సిద్ధాంతాలే శరణ్యమని తెలిపారు. వర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించాలని, ఆదివాసి, దళిత సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేరళ తరహా క్షేత్రస్థాయి ఉద్యమాలకు నాంది పలకాలని, అఖిల భారత స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమాల నిలయం కావాలన్నారు. ఎన్నికల్లో గెలుపు, ఓటములను చూడవద్దని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దళిత, గిరిజన సమస్యలు వర్గ పోరాటం, వర్గ సమస్యల పట్ల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాలన్నారు. ఇతర రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల పోరాటాలు చేసిన విధంగా ఇక్కడ కూడా ఆలంబిస్తే పార్టీ బలపడుతుందన్నారు. కేరళ రాష్ట్రంలో క్షేత్రస్థాయి సమస్యలను వెలుగులోకి తీసి వాటి పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు జరుగుతున్నాయని, ఆ తరహా ఉద్యమాలకు తెర లేపాలన్నారు. రానున్న రోజుల్లో కమ్యూనిజమే దేశానికి దిక్సూచి అవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం పోరాటాలు, ఉద్యమాలకు అనుకూలమైన వాతావరణం ఈ జిల్లాలో ఉందని తెలిపారు. ఎక్కడైతే ఆదివాసి, గిరిజన జాతుల పట్ల జరిగే అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తారో అక్కడ కమ్యూనిస్టుల ఆధిపత్యం పెరుగుతుందని తెలిపారు. సీపీఎం పార్టీ కుటుంబ సభ్యులను ఎప్పటికప్పుడు పరామర్శించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువతకు ఉపాధి కల్పన కోసం ఉద్యమాలు, పోరాటాలు చేయాలని ఉద్యోగుల డిమాండ్స్ కార్యాచరణ రూపొందించి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న ఆలోచనలకు అనుగుణంగా కమ్యూనిస్టు కుటుంబాలకు వెళ్లి వారిని పరామర్శించి, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఆర్థికంగా దోపిడీకి పాల్పడుతున్న 20 శాతం వర్గంపై 80 శాతం బాధితులను కూడగట్టి వారి పక్కన నిలబడి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పనుల అవకతవకలు, కూలీల పెంపకం, వేతనాల చెల్లింపు కోసం నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులకు మంచి వాతావరణం ఉందని దీన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎస్సీ, గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నిరంతర పోరాటాలు చేయాలి. పంచాయతీ పరిధిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం దీక్షలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. రాబోయే ఐదేళ్లలో జిల్లా ను శాసించే విధంగా కమ్యూనిస్టు ఎదగాలన్నారు. సాహిత్యాన్ని చదవాలని, అర్థం చేసుకోవాలని, భారతదేశాన్ని అర్థం చేసుకోవాలంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోరాటాలను అర్థం చేసుకునే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలోని ఆదివాసి గిరిజనులను వదలకుండా వారి సమస్యలపై నిరంతరం వర్గ పోరాటాలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు పక్కనపెట్టి ఉద్యమాలు పోరాటాలు చేయాలని కొత్తగూడెం జిల్లాలో పోరాటాలలో నెంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అంతకుముందు 24 ఏరియా సెంటర్లో కేంద్రమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్, ఇల్లందు ప్రాంత నేతలు పాల్గొన్నారు.

# పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలిడీఈవో వెంకటేశ్వర చారి

### బొమ్మనపల్లి పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఎఫ్ఎల్ఎన్ బృందం..



*టేకులపల్లి, ప్రభాతవార్త:*
పిల్లల చదువుల తీరు తెన్నులపై తల్లితండ్రులు నిత్యం ప్రత్యేక శ్రద్ధ చూపినప్పుడే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి అన్నారు. శనివారం టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పీటీఎం సమావేశం సందర్భంగా రాష్ట్ర ఎఫ్ ఎల్ ఎన్ బృందం తో కలిసి డీఈవో పిటిఎం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి డిఈ ఓ మాట్లాడుతూ....... కేవలం పిల్లలను స్కూలుకు పంపించగానే సరిపోదని, స్కూల్లో చెప్పిన విషయాలతో పాటు పిల్లల దైనందిన కార్యక్రమాలను తల్లిదండ్రులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఆటపాటలతోపాటు పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని, గతం కంటే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి తల్లిదండ్రులు కూడా తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. ఈ మేరకు డీఈవో, విద్యాశాఖ జిల్లా బృందం విద్యార్థులు ప్రదర్శించిన నాటికను, గణిత శాస్త్ర సామర్థ్యాల విద్యార్థుల లైవ్ ప్రదర్శన ను అధికారులు పరిశీలించారు. ఫుడ్ ఫెస్టివల్ ను బోధనోపకరణాల (టీఎల్ఎం)మేళా ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన ఎఫ్ఎల్న్ 100 రోజుల కార్యక్రమం ప్రగతిని కూడా ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. స్కూల్ హెచ్ ఎం, ఎం.జ్యోతిరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొగాకు లక్ష్మి, ఎఫ్ఎల్న్ ( ఫౌండేషన్ లిట్రసి అండ్ న్యూమరసి ) రాష్ట్ర ప్రాజెక్టు లీడ్ బి. విశాల్, రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్లు గాయత్రి, నిహిత్, విద్యాశాఖ జిల్లా అకాడమీక్ మానిటరింగ్ అధికారి నాగ రాజశేఖర్, జిల్లా సమ్మిళిత విద్యాధికారి సైదులు, జిల్లా విద్యా ప్లానింగ్ అధికారి సతీష్, ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా పరిశీలకుడు కార్తీక్, బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, టీచర్ జర్పుల పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగరేణికి ఎనర్షియా అవార్డు ప్రదానం

*కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*
సింగరేణి సంస్థకు జాతీయస్థాయిలో అత్యుత్తమ పర్యావరణహిత మైనింగ్ మరియు సోలార్ ఉత్పాదక సంస్థగా ప్రతిష్టాత్మక ఎనర్షియా అవార్డును శుక్రవారం రాత్రి విశాఖపట్నంలో బహూకరించారు. ఎనర్షియా 17వ పర్యావరణ మైనింగ్ మరియు సాంప్రదాయేతర ఇంధన వనరుల జాతీయస్థాయిలో ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టైనబుల్ కోల్ మైనింగ్ అండ్ ఆపరేషన్ విత్ రెన్యువబుల్ ఎనర్జీ అనే అవార్డును కేంద్ర ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ ఘన్ శ్యామ్ ప్రసాద్ నుండి సింగరేణి సంస్థ సీఎండీ తరఫున డైరెక్టర్ ఇ అండ్ ఎం. డి సత్యనారాయణ రావు, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్ డి.ఎం సుభాని స్వీకరించారు. శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జీఎం (కో ఆర్డినేషన్) ఎస్ డి ఎం సుభాని ఈ అవార్డును సంస్థ ఛైర్మన్, ఎండి బలరామ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధం కావడం, భారీ జలాశయాల్లో ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుండటం, కార్బన్ డై యాక్సైడ్ నుంచి మిథనాలు తయారీ, భారీగా మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలకు గుర్తింపు లభించిందన్నారు. జాతీయస్థాయిలో ఈ అవార్డు రావడం ఎంతో స్ఫూర్తిని కలిగిస్తుందని, ఇక ముందు కూడా సింగరేణి సంస్థ పర్యావరణహిత మైనింగ్ ను మరింతగా పెంపొందిస్తూ సోలార్ విద్యుత్తు కూడా పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...



*.టేకులపల్లి, ప్రభాతవార్త:*
అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం టేకులపల్లి మండల కేంద్రంలోని తుడుందెబ్బ ఏరియాలో సందర్శించి, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. గ్రామం లోని సమస్యలను అడిగి తెలుసుకొని రోడ్డు,ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని వారికి హామి ఇవ్వటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, బానోతు రవి, సుదీప్,సాయి,శివాజీ, ఇతర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### దేశ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకం
### - వందేళ్ల సీపీఐ పండుగకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి
### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



*కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త:*
స్వతంత్ర పోరాటం నుంచి పురుడు పోసుకున్న కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, స్వతంత్ర అనంతరం భారత దేశ నిర్మాణంలోనూ కీలక భూమిక పోషించిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి లో శనివారం జరిగిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర అని, భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, బ్యాంకుల విలీనం, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు లో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతోందని అన్నారు. శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన ఉత్సావాలి జరిపేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. 26న జిల్లా వ్యాపితంగా జెండావిష్కరణలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో బస్తీల్లో పెద్దఎత్తుల ఉత్సవాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో భారీ భహిరంగ సభలు నిర్వహించబోతున్నామని, జిల్లా స్థాయి బహిరంగ సభ జనవరిలో ఐదు లక్షల మందితి నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈనెల30న నల్గొండలో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ముగింపు సభ 2025 డిసెంబర్ 25న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్ రావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, కందుల భాస్కర్, రత్నకుమారి, ఫహీమ్,పొలమూరి శ్రీను,మాతంగి లింగయ్య పాల్గొన్నారు.

# ఆర్‌సీహెచ్‌పీలో పర్యటించిన రక్షణ పక్షోత్సవ కమిటీ సభ్యులు

కొత్తగూడెం, డిసెంబర్ 21 - ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నందు పర్యటించిన రక్షణ పక్షోత్సవ కమిటీ సభ్యులు శనివారం పర్యటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొని మాట్లాడుతూ... ఆర్.సి.హెచ్.పి నందు పనిచేస్తున్న ఉద్యోగులందరూ (పర్మినెంట్/కాంట్రాక్ట్) వారికి కేటాయించిన పనులను అంకితభావంతో, మరి ముఖ్యంగా రక్షణతో చేస్తున్నారని అలా చేయడం ద్వారానే గత సంవత్సరం రక్షణ పక్షోత్సవ కమిటీ సభ్యులతో సింగరేణి మొత్తంలోని సి.హెచ్.పి నందు మొదటి బహుమతి పొందుకోవడం



జరిగిందని తెలియజేశారు. అలాగే ప్లాంట్ చిన్నదైనప్పటికీ నిర్దేశించిన లక్ష్యాలలో సాధించడంలో ఎప్పుడు ముందు వరుసలో ఉంటారని, ఉద్యోగులు మరియు అధికారుల మధ్య సమిష్టి కృషి వలన ఇది సాధ్యమవుతుందని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరడం జరిగింది. ఇంచార్జ్ ఆర్.సి.హెచ్.పి కు రక్షణ కమిటీ సభ్యులు అడిగిన విషయాలను సంబంధిత అధికారులతో వివరించి 55వ రక్షణ పక్షోత్సవ కమిటీ సభ్యులతో సింగరేణి ఏరియాలో మన కొత్తగూడెం ఏరియా గత సంవత్సరం మాదిరి మరల మొదటి బహుమతి పొందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టీయూసీ ప్రతినిధి శంకర్ బాబు, రక్షణ పక్షోత్సవ కమిటీ కన్వీనర్ ఎం. తిరుమల రావు, కమిటీ సభ్యులు సిహెచ్ గాబ్రేల్ రాజు, వి. మహేంద్రనాథ్, బి. హనుమాన్ గౌడ్, డి.వెంకటేశ్వర్లు, టి.సతీష్ కుమార్, జి.శ్రీనివాస్, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్.పి ఎస్.కే కరిముల్లా, అధికారులు జె.లింగ ఇతర అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

### శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ఈనెల 26న జరుగు భారత కమ్యూనిష్టు పార్టీ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా అన్ని మండలాల హెడ్‌క్వార్టర్స్‌లో ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, మహిళ సంఘ నాయకులు సత్యవతి, రోజ్మానా, శ్రావణి, రోహిణి, ఎఐటియుసి నాయకులు పఠాన్ జలాల్, జోసెఫ్, రాజు, అబ్బాస్, చెన్నారావు, విజయ్‌కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త: కామేపల్లి క్రాస్ రోడ్‌లో యువత ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువత కేక్ కట్ చేస్తూ ఉప్పొంగిన అభిమానంతో జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలు చేసి శుభాకాంక్షలు తెలిపారు.దేవుని ఆశీస్సులు మాజీ సీఎం జగన్ మీద మెండుగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుచ్చకాయల ఉదయ్‌కిరణ్, సింగం యశ్వంత్, మల్లీ కంటి కృష్ణమూర్తి, షేక్ అహ్మద్ భాషా, నిమ్మల వెంకటేష్, గంగాధరపు చారి, ఉప్పు అంజి, ఉప్పు సాయి, హట్కర్ నెహ్రూ, మొగిలిచర్ల మల్లికార్జునరావు, మొగిలిచర్ల వెంకటేష్, బట్టు మోహన్, ఎర్రబోదు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దులపల్లిలో గ్రామంలోనూ శనివారం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడబోతు సత్తిరెడ్డి, వట్టి శ్రీనివాస్‌రెడ్డి, కోటేరు శ్రీకాంత్‌రెడ్డి, రుద్ర హన్మంతరావు, అట్టూరి వీరారెడ్డి, నరసాని సంతోష్‌రెడ్డి, బజ్జూరి శ్రీనివాస్‌రెడ్డి, దుర్గారెడ్డి, రాజు, రవి పాల్గొన్నారు.

## సింగరేణి క్రీడాపోటీలు



మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్21 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రిస్టేడియం నందు శనివారం సింగరేణి దినోత్స వేడుకల్లో భాగంగా మహిళలకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఏరియా సేవాఅధ్యక్షురాలు దుర్గం సుమతి బహుమతులు అందజేశారు. తొలుత జెండాఊపి క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, ఇల్లందు లేడీస్‌క్లబ్ సభ్యులు, సేవా సెక్రెటరి షకీరా, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నక్క మృతదేహానికి నివాళులు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త : నడికుడి మాజీ సర్పంచ్ కొర్సా సంపన్న మాతృమూర్తి చిన్నక్క అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. కాగిత రేగుబల్లి గ్రామంలో చిన్నక్క భౌతికకాయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూజారి సూర్యచంద్రరావు, మద్దుకూరి వెంకటరావు, శివరామకృష్ణ, పలువురు పార్టీ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణీశ్వరరావు, సిద్ది ప్రవీన్, కుంజా వినోద్, మిడియం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత యోగా ధ్యాన శిక్షణ తరగతులపై అవగాహన



పెనుబల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త: అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన పెనుబల్లిలో 19, 20, 21 తేదీలలో మూడు రోజుల పాటు ఉచిత యోగా ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. శ్రీరామ చంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నేస్ సంస్థ, సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో పెనుబల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో యోగ, ధ్యాన శిక్షణ తరగతులపై శ్రీ రామచంద్ర మిషన్ సభ్యులు అవగాహన కల్పించారు. ఆదియోగి పరమేశ్వరం యోగ అకాడమీ గురువు రామకృష్ణ యోగ భ్యాసలు, ప్రాణాయామాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ, ధ్యానం భారతీయ సంస్కృతిలో భాగమని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు యోగా నిదర్శనమని అన్నారు. శ్రీరామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎన్ వి. రమణ, శ్రీనివాస్‌రెడ్డి, జ్యోతి, సుష్మిత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

పెనుబల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త: పెనుబల్లి మండల ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా తేళ్ళూరి భాను, పండూరి స్వామిలను ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు తెలిపారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ విద్యార్థుల కోసం పోరాడే ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని, విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ నాయకులు మల్లూరు సత్య, తల్లాడ మండల కార్యదర్శి బొల్లం కార్తీక్, నాయకులు ప్రశాంత్, శివ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియా అత్యుత్తమ ఉద్యోగులు

మణుగూరు,ప్రభాతవార్త, డిసెంబర్ 21 : బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా పనిలో అంకితభావంతో పనిచేసిన మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా ఇద్దరు ఎంపికైనట్లు మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) నలగల రమేష్ శనివారం తెలిపారు. ఈ నెల 23న సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి స్టేడియంలో అత్యుత్తమ ఉద్యోగులను ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా సన్మానించనున్నట్లు ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా నారెడ్ల సారంగపాణి (ఈపీఆపరేటర్, పీకేఓసీ-2), కొమరి సంపత్ (ఎలక్ట్రీషియన్, కేసీహెచ్‌పీ)లు ఎంపికయ్యారన్నారు. ఈ ఉద్యోగులకు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా కార్మిక సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.



- అత్యుత్తమ అధికారులు మణుగూరుఏరియా అత్యుత్తమ అధికారులుగా ఇద్దరు ఎంపికయ్యారు. మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో పనిచేసే డీవోఎస్ఈ(ఈఅండ్ఎం) ఆకుమల్ల దీప ప్రశాంత్, మణుగూరుఓసీలో అడిషనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఇండ్ల అనిల్‌కుమార్‌లు ఎంపికయ్యారు. ఈ నెల 23 సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా భద్రాద్రి స్టేడియంలో నిర్వహించే ఫంక్షన్‌లో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఘనంగా సన్మానించనున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు.

## ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్




అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త: ద్విచక్రవాహనాలకు చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఈమేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో దొంగను, అతను చోరీకి పాల్పడిన వాహనాలను మీడియా ముందు సిఐ కరుణాకర్ హాజరు పర్చి వివరాలు తెలిపారు. శనివారం స్థానిక జెంగారెడ్డిగూడెం రోడ్‌లోని సాయిబాబ దేవాలయం వద్ద ఎస్ఐ యయాతి రాజు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎపిలోని తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామానికి చెందిన మారం మునియ్య ద్విచక్రవాహనంపై వస్తూ పోలీస్‌లను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. వెంటనే అతన్ని పట్టుకొని విచారించగా సదరు బండి స్థానిక గెస్ట్‌హౌస్‌ముందు నుండి దొంగలించి పారిపోతున్నట్లు గుర్తించారు. అనంతరం అతన్ని విచారించగా పలుచోట్ల ద్విచక్రవాహనాలు చోరీకి పాల్పడినట్లు గుర్తించి వాటిని రికవరీ చేశారు. ఈ క్రమంలో 8 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని మీడియా ముందు హాజరు పర్చడం జరిగిందని నిందితున్ని అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఇదే క్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రోపర్‌గా కాగితాలు లేని వాహనాలు ఎవరూ కొనవద్దని దొంగ వాహనాలు కొన్న వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ యయాతి రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

### మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాలి-అమిత్‌షాకు హోంమంత్రిగా కొనసాగే అర్హత లేదు

<ins>**వైరా, డిసెంబర్21,ప్రభాతవార్త:**</ins>
భారత పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్‌షాకు కేంద్ర హోంమంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ(ఎం) వైరా పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక రింగు రోడ్డు సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ చిత్రపటాలు చేబూని అమిత్‌షా ఖబడ్దార్, అంబేద్కర్ జిందాబాద్, రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌పై తిరస్కార స్వరంతో వ్యంగ్యంగా అమిత్‌షా మాట్లాడడం తన అహంకారాన్ని రుజువు చేసిందని, బిజెపి మనువాద ధోరణి మరోసారి పార్లమెంటు సాక్షిగా బయట పడిందన్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా పార్లమెంటు ప్రతిష్టను రాజ్యాంగ విలువలను అగౌరవరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ



హోం మంత్రి అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. అమిత్‌షా వాక్యాలు అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అనగారిన ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. మతోన్మాదుల నుండి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవాలని, దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేస్తూ విద్వేషాలకు కారకుడైన అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేసి మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీసభ్యులు సుంకర సుధాకర్, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, రూరల్ కార్యద్శి బాణాల శ్రీనివాసరావు, పట్టణ, రూరల్ నాయకులు బొంతు సమత, గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్‌రావు, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి రామారావు, గుమ్మా నర్సింహారావు, షేక్ మజీద్, కామినేని రవి, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంభ, షేక్ మజీద్‌బి, షేక్ రెహానా, నర్వనేని ఆదిలక్ష్మి, షేక్ నాగుల్‌పాషా, పారుపల్లి శ్రీనాధ్‌బాబు, మల్లెంఆపటి ప్రసాదరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, మేడా శరాబంది, మాడపాటి మల్లికార్జున్, ఎస్‌డి.పాషా, యనమద్ది రామకృష్ణ, ఒర్సు సీతారాములు, అమరనేని కృష్ణ, నక్కా రాంబాబు, పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి



<ins>**కొణిజర్ల డిసెంబర్ 21 ప్రభాత వార్త :**</ins>
భారత రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలు ,ప్రపంచం మెచ్చిన మేధావి అయిన అంబేద్కర్ ని పార్లమెంట్ లో అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి రాజకీయాల నుంచి వెలివేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ,మెరుగు సత్యనారాయణ,మండల సీనియర్ నాయకులు కొప్పుల క్రిష్ణయ్య,మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో ని బస్వాపురం సెంటర్ లో అంబేద్కర్ విగ్రహం ఎదుట హోంమంత్రి అమిత్ షా కి వ్యతిరేకంగా ప్లాకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం పై అవగాహన బాధ్యత లేని వ్యక్తి మంత్రిగా పార్లమెంట్ లో ఉండే అర్హత లేదని మండిపడ్డారు.దేశ ప్రతిష్ట దిగజార్చిన అమిత్ షా బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు పార్లమెంట్ సాక్షిగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మనువాదం పేరుతో బిజెపి గత పది సంవత్సరాలుగా దేశంలో మత ఘర్షణలు సృష్టిస్తూ పైశాచిక ఆనందం పొందుతుందని మతోన్మాద బిజెపి ని అడ్డుకునే శక్తి కమ్యూనిస్టు పార్టీల కే ఉందన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం వైరా డివిజన్ కమిటీ సభ్యులు దొడ్డపనేని క్రిష్టార్జున్ రావు, బోయినపల్లి శ్రీనివాస్ రావు,మండల కమిటీ సభ్యులు షేక్ అఫ్జల్,హరిచంద్,నరసింహ రావు,లింగాల ధానరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఆధ్వర్యంలో టై, బెల్టులు పంపిణీ

<ins>**వైరా, డిసెంబర్21,ప్రభాతవార్త:**</ins>
ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసే దిశగా సహాయ సహకారాలు అందిస్తామని తాము కూడా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నామని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారంతా ఉన్నత స్థానాల్లో ఉన్నారని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఉపాధ్యక్షులు చౌడవరపు బద్రినారాయణ , కార్యదర్శి కవితారాణి అన్నారు. స్థానిక గుట్టబడి పాఠశాల నందు పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్ధన మేరకు రూ.9వేలు విలువ చేసే టై, బెల్టులు పంపిణీ చేసే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు, డాక్టర్ నాగసుధ సహకారంతో కార్యక్రమాలు చేపడుతున్నామని, టై, బెల్టులు, యూనిఫాంను విద్యార్థుల్లో క్రమశిక్షణకు, సమానవత్వానికి, ఏకాగ్రతకు సూచికగా పనిచేస్తాయని శ్రీనివాసరావు అమెరికాలో నివాసం





ఉంటున్నప్పటికి ఒకప్పుడు వారు నివసించిన ప్రాంతంలోని పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని, ప్రత్యేకించి గుట్టబడి ప్రాధమిక పాఠశాలకు ఎంతో గుర్తుంచుకోదగిన చరిత్ర ఉందని, ఆ ప్రాధాన్యతను ఆ యొక్క గుర్తింపును కొనసాగించే విధంగా విద్యార్థిని, విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలని, తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని వారు కోరారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ టై, బెల్టులు విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ప్రతినిధులు చౌడవరపు బద్రినారాయణ, కవితారాణి, మిట్టపల్లి భాస్కర్, పెనుగొండ ఉపేంద్రరావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైరనమన్ దుర్గాభవాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామడుగు శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు గంగవరపు గృహలక్ష్మి, బండారు పద్మజ, యాస కృష్ణకుమారి, సునీత, పుష్ప, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## విద్వాన్ హై స్కూల్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



<ins>**కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త :**</ins>
విద్వాన్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం లో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ పాల్ రాజ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా విద్వాన్ ప్రిన్సిపాల్ జేమ్స్ చాకో, పాస్టర్ పాల్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి క్రిస్మస్ గొప్పతనాన్ని వివరించారు.క్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని వారు సూచించారు. అలాగే కరుణామయుడైన యేసు ప్రభువు లోక రక్షకుడు శాంతి మార్గాన్ని ప్రబోధించాడని వారు తెలిపారు.మంచి మార్గంలో నడవడం కోసం మార్గం చూపిన వాడిగా ఏసుక్రీస్తును వారు కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహంగా యేసు పుట్టిన రోజును పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జోశిబా, గిఫ్టి,వినోదు,అనూప్, రోజా, రేణుక, సుభద్ర, స్వరూప, స్వప్న, శ్రీజ, మహేశ్వరి, స్మిత, చించు, రజిని తదితరులు పాల్గొన్నారు

# న్యూలిటిల్ ఫ్లవర్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

<ins>**వైరా, డిసెంబర్21,ప్రభాతవార్త:**</ins>
వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలను ఎంతో ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యేసుక్రీస్తు జన్మించినటువంటి పశువుల పాకను ఏర్పాటు చేసి బాల యేసును అందులో కూర్చొండబెట్టారు. సెమి క్రిస్మస్ వేడుకల్లో భాగంగా విద్యార్థులు యేసుక్రీస్తును స్తుతించుతూ పాటలు పాడి నృత్యాలను ప్రదర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో శాంతాక్లాజ్ ప్రధాన ఆకర్షణగా నిలిచి విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ మనం తెలిసి తెలియక చేసిన



పాపాలను క్షమించడానికి ఈ భూమి మీద అవతరించిన శక పురుషుడు యేసుక్రీస్తు, డిసెంబర్ 25, క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని మనం క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకుంటున్నాం. క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని, సాటి మనిషిపై దయ, కరుణ, జాలి కలిగి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలని ఆయన బోధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆయన



చూపెట్టిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా జీవించాలని హితవు పలికారు. అదేవిధంగా నీ పొరుగు వారిని కూడా ఎలాంటి తారతమ్మాలు లేకుండా నువ్వు వారిని ప్రేమించాలని మనిషి మానవత్వంతో మసిలితే మహా పురుషుడుగా మారతాడని యేసుక్రీస్తు నిరూపించడం జరిగిందని, ప్రతి విద్యార్థి కూడా సాటి వారిపై మానవత్వాన్ని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# అమిత్ షాను బర్తరఫ్ చేయండి: అఖిలపక్షం

సత్తుపల్లి డిసెంబర్ 21 ప్రభాత్ వా ర్త

భారత పార్లమెంట్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమీషా రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై అనుషిత వ్యాఖ్యలు చేయటాన్ని అఖిలపక్ష పార్టీల నేతలు ఆయనను మంత్రి పదవి నుంచి బర్తరపు చేసి బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ వారు డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల కాంగ్రెస్ పార్టీ గాదే చెన్నారావు ఉడత నేను అప్పారావు అలవాల కరుణాకర్ సిపిఐ దండు ఆదినారాయణ నిమ్మటూరి రామకృష్ణ తడికే మల్ల యోబు సిపిఎం పాండు సర్వేశ్వరరావు సిపిఐ ఎంఎల్ఏ ఏ శరత్ లా ఆధ్వర్యంలోశనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పై విధంగా అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగం పట్ల రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పట్ల ఎంతో గౌరవం ఉందని అలాంటి మేధావి మహనీయుని ఆర్ఎస్ఎస్ ముసుగులో అమీషా ఆయన పట్ల అన్షితవ్యాఖ్యలు చేయటాన్ని అఖిలపక్ష పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో బిఆర్ అంబేద్కర్ని అన్ని కులాలు మతాలు వారు దేవుని లాగా పూజిస్తుంటారని అలాంటి మహనీయుని పై నీచమైన మాటలు మాట్లాడిన అమిత్ షా ని



కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరపు చేసి బిజెపి పార్టీ నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. భారతదేశం లౌకిక దేశంగా అన్ని కులాల వారు మతాలవారు బీన్నత్వంలో ఏకత్వంగా కలిసిమెలిసి ఉంటూ మన దేశాన్ని ఇతర దేశాల సైతం గౌరవిస్తూ వస్తున్నాయని ఈలాంటి సంప్రదాయాన్ని అమీషా చిచ్చుపెట్టే విధంగా వ్యాఖ్యలు చేయటాన్ని వివిధ రాష్ట్రీయ పార్టీలకు చెందినవారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బిజెపి పాలనలో దేశం చాలా ఆర్థికంగా చాలా వెనకబడి ఉందని ఆర్థికవేత్తలు పలువురు వ్యాఖ్యానిస్తున్నారని వారన్నారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు: భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పట్ల అనుషిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమీషాకు వ్యతిరేకంగా అఖిలపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు సత్తుపల్లి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించిపట్టణంలో ప్రదర్శన నిర్వహించి తలపెట్టినట్లు అఖిలపక్ష పార్టీ నేతలు తెలిపారు. ఈ ప్రదర్శన కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలకు చెందినవారు అన్నీ కుల మతాలకు చెందినవారు రాజకీయ పార్టీలకు అతీతంగా హాజరై జయప్రదం చేయాలని అ ఖిలపట్ల పార్టీలకు చెందిన కాంగ్రెస్ పార్టీ గాదే చెన్నారావు ఉడతనేని అప్పారావు కమలపాషా అలవాల కరుణాకరసిపిఐ చెందిన దండు ఆదినారాయణ నిమ్మటూరు రామకృష్ణ తడికమళ్ళ యోబు సిపిఎం నుండి పాండు సర్వేశ్వరరావు సిపిఐ ఎంఎల్ పార్టీ ఏ శరత్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## హమాలీలకు సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేయాలి



సత్తుపల్లి డిసెంబరు 21 ప్రభాతవార్త

సత్తుపల్లి మండలం పరిధిలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న సీజనల్ హమాలీల సమస్యలను పరిష్కరించాలని శనివారం జరిగిన హమాలీల సమావేశంలో, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణఅన్నారు. హమాలి కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి పట్ల శ్రద్ధ చూపెట్టలేదని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారు అనేక సందర్భాల్లో ప్రమాదాలు గురవుతున్నారు అని వారికి సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చి వారి కుటుంబాలకి అందించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్రాలపై ఉందని రామకృష్ణ అన్నారు. అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లు కూడా పెంచాలని ఈ సందర్భంగా అన్నారు. అలాగే హమాలి కార్మికుడు 50 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి 5000 రూపాయల ఫించను ఇవ్వాలని సంక్షేమ బోర్డుకూడా ఏర్పాటు చేసి ప్రమాద బీమా 10 లక్షలు సహజ మరణం ఐదు లక్షలు పెన్షన్ స్కీం 5000 ఉండేవిధంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల జిల్లా నాయకులు తడక మల్ల యోబు హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగ రాము చింతల వెంకటేశ్వరరావు ఏచూరి అప్పారావు ఏచూరి వెంకటేశ్వరరావు పుల్లయ్య శ్రీనివాసరావు ప్రసాద్ రామకృష్ణ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## జే వి ఆర్ లో మైనింగ్ సూపర్వైజర్ సబ్ కమిటీ

సత్తుపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త ఎ

ˇత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ గాని ప్రాంగణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దారా భీమయ్య అధ్యక్షతన అదనపు జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య ఆధ్వర్యంలో ఈ దిగువ తెలిపిన వారి తోమైనింగ్ సూపర్వైజర్ సబ్ కమిటీ ఏర్పాటు చేయనైనది. సత్తుపల్లి ఇన్చార్జి వీరస్వామి , బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ , ట్రెజరర్ దమ్మలపాటి నరసింహారావు ల సమక్షంలో జరిగిన మైనింగ్ సూపర్వైజర్ సబ్ కమిటీ లో కౌన్సిల్ మెంబర్స్ 17 మంది ని అందులో ఐదుగురు ఆఫీస్ బేరర్స్ మరియు 9 మంది కార్యవర్గం సభ్యులుగా నియమించడమైనది. వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి పి సూర్య ప్రకాష్, జి నాగేశ్వరావు, జీ నరసింహారావు, సుశీల్ కుమార్, రాజ్ కుమార్,



సిహెచ్ కోటేశ్వరావు, మోహన మురళి, వి శ్రీధర్, కే మురళి, విసి శేఖర్, అజయ్, బాజీ పాషా, మహేందర్, కే శివప్రసాద్ జి లక్ష్మీనారాయణ, విస్టర్, షారుక్ లను పై వారినీ ఏఐటియుసి ప్రముఖుల ఆధ్వర్యంలో నియమించడం జరిగింది.

## వేంసూర్లో గణిత దినోత్సవ వేడుకలు



వేంసూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త.

వేంసూర్ మండలం లోని వేంసూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం రోజు జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులచే గణిత ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల గణిత కృత్యములు, నమూనాలు, వర్కింగ్ మోడల్స్, గణిత పజిల్స్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. మరియు పాఠశాల విద్యార్థులతో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు. ~షకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని వివరించారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరై క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. అనంతరం ఏడో తరగతి విద్యార్థులచే హ్యాండ్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గణిత క్విజ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు రవికుమార్, కిషోరి, బి.కె. నరసింహారావు, లక్ష్మయ్యబాబు, ఉమామహేశ్వర్ రెడ్డి, విజయదుర్గ పాల్గొన్నారు.



## బాల భారతిలో ఘనంగా సెమీ క్రిస్మస్



తల్లాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త

స్థానిక బాల భారతి విద్యాలయంలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో ఫాదర్ మరియన్న ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ క్రిస్మస్ అనగా ప్రేమ, సంతోషం, శాంతి అని వివరించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థినీ విద్యార్థులకు క్రిస్మస్ సందేశాన్ని అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పశువుల పాక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## అంబేద్కర్ను అవమానించడం దేశ ద్రోహమే

తల్లాడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మీద కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజేపి అహంకార ధోరణికి పరాకష్ట అని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదని, సహించదని, వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ కీర్తి ప్రతిష్ఠలు కాపాడటం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణకై ఎంత దాకైనా పోరడాతామని అన్నారు.

## ఎన్.సి.సి. రాష్ట్ర అధ్యక్ష పదవికి సామేలు రాజీనా మ

సత్తుపల్లి డిసెంబర్ 21 ప్రభాత్ వార్త



సత్తుపల్లి లోనిఎన్. సి. సి కార్యాలయంలో, ఎన్. సి. సి. రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షులు పింగుల సామేలు, ఎన్. సి. సి. జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షులు అలవాల కరుణాకర్ని శనివారంకలిసి రాజీనామా పత్రం ఇవ్వడం జరిగింది. సామేలు మాట్లాడుతూ అన్ని క్రిస్టియన్ పదవులకు రాజీనామా చేస్తునట్లు, నా రాజీనామా కాపీని వ్యవస్థాపక అధ్యక్షులు శ్యామ్ పాల్ కి, జాతీయ అధ్యక్షులు స్టీఫెన్ చిట్టి బాబు కి, రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ ఆనంద్కి పంపినట్లు తెలియజేశాడు. ఇంతకాలం నాకు సహకరించిన ఎన్. సి. సి. నాయకులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని సామెల్ అన్నారు.

## పార్టీలకతీతంగా జగన్ జన్మదిన వేడుకలు

కల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కల్లూరు పట్టణం, మెయిర్ సెంటర్ నందు పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కల్లూరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి అప్పిరెడ్డి, లక్కిరెడ్డి ఏసురెడ్డి, కళ్యాణ వెంకటేశ్వరరావు, మాధవరావు, పొదిలి వెంకటేశ్వరరావు, నర్సిరెడ్డి, ఉబ్బన శ్రీనివాసరావు, నోటి కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, లాల్ సింగ్, షేక్ సుభాని, శీలం అప్పిరెడ్డి, శీలం నాగిరెడ్డి, గండికోట చిన్న, రామయ్య, పుల్లయ్య, కిషోర్యాదవ్, వంశీ చంద్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**కూసుమంచి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :**
ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సెమీక్రిస్మస్ వేడుకలలో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో పాలేరు నియోజకవర్గం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి దైవజనులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ మండలాలైన నేలకొండపల్లి, ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల దైవజనులందరూ క్రీస్తు జన్మదినం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్‌నాయక్, అన్ని మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

## రూ.2.50 లక్షల సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**మధిర డిసెంబర్ 21 ప్రభాతవార్త**
వివిధ హాస్పిటల్స్ లో చికిత్స చేయించుకుని ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రూ.2.50 లక్షల చెక్కులను కాంగ్రెస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ..సూరంశెట్టి కిషోర్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి, మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో లబ్ధిదారులకు ఈ నిధులు మంజూరైనట్లు తెలిపారు. మధిర, సిరిపురం, ఖాజీపురం, దెందుకూరు, వంగవీడు, రొంపిమల గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులు ప్రయోజనం పొందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు దుంప వెంకటేశ్వర రెడ్డి షేక్ జహంగీర్ ఆయేషా కమల్ మాజీ సర్పంచులు పులిబండ్ల చిట్టిబాబు, బొమ్మ కంటి హరిబాబు డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, షేక్ బాజీ, బోల్లెద్దు రాజేంద్ర, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, షేక్ గౌసుద్దీన్, కరీముల్లా, దూదేకుల జానీ, సలీం మొదలగువారు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



**మధిర డిసెంబర్ 21 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మధిరలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి తెలంగాణ రాష్ట్ర నాయకులు చావల ఆజాద్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక వైయస్సార్ జంక్షన్ వద్ద్ద కేకులు కట్ చేసి పంపిణీ చేశారు. డాక్టర్ వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆజాద్ మాట్లాడుతూ, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి ప్రజల ఆశీస్సులను పొందారని అన్నారు. ఆయన ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## ఘనంగా పోషకాహార దినోత్సవం వేడుకలు



**నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
పోషకాహర దినోత్సవంలో భాగంగా శనివారం రాజేశ్వరపురం ఎంపిపిఎస్ నందు జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పోషకాహర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోషకాహర విలువలతో కూడిన ఆహర పదార్థాలను చిన్నారుల తల్లిదండ్రులు తయారు చేసుకుని పాఠశాలకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆపాఠశాల హెడ్మాస్టర్ బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పోషకాహర విలువల గురించి ఆయన వివరించి చెప్పారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలు గల ఆహారం ఎంతో అవసరమని, అటువంటి ఆహర పదార్ధాలను పిల్లుకు పెట్టాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.రమేష్, జే.జ్యోతి, టి.లక్ష్మి, కే.వెంకటేశ్వరరావు, ఏపిపిసి చైర్మన్ బి.లింగమ్మ, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఘనంగా భక్తరామదాసు మందిరంలో ధనుర్మాససేవా పూజలు



**నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
ధనర్మాసంను పురస్కరించుకుని ఆరవ రోజైన శనివారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు మహిళా భక్తులు ధనర్మాససేవా పూజలు ఘనంగా నిర్వహిోంచారు. భక్తులు భజనలు చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేసిన ఆర్‌డీవో



**కూసుమంచి, డిసెంబర్ 21 (ప్రభాతవార్త) :**
ఇందిరమ్మ ఇండ్ల సర్వే త్వరగా పూర్తి చేసి లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని ఖమ్మం ఆర్‌డీవో నరసింహారావు అన్నారు. శనివారం ఆయన కూసుమంచి మండల కేంద్రంతో పాటు, గట్టుసింగారం, మల్లేపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల గుర్తింపు సర్వేను ఆయన తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, సిబ్బందితో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రభుత్వం నియమనిబంధనల ప్రకారం సాధ్యమైనంద తొందరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిజమైన అర్హులను గుర్తించాలని కోరారు. ప్రజలు కూడా గ్రామాలలో సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేదలలో అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయం చేసుకుంటూ సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సాలె ఉపేందర్, అనీల్‌కుమార్, నీరజ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోండి



**నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
గోపాలమిత్ర సేవలను పశువుల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని చెరువుమాధారం పశువైద్యాధికారి డాక్టర్ సాహితి వెల్లడించారు. సీజన్‌లో పశువులకు సోకే వ్యాధులను పరీక్షలు చేయించుకోవాలని ఆమె చెప్పారు. జిల్లా పరిషత్ అభివృద్ది సంస్ద, పశువైద్యశాఖ ఆధ్వర్యంలో శనివారం గువ్వలగూడెం గ్రామం నందు జరిగిన గోపాలమిత్ర పశువైద్య శిభిరం విజయవంతమైంది. ఈ శిభిరంలో 45 పశువులకు గర్భకోశ వ్యాధుల పరీక్షలు చేసారు. లేగదూడలకు నట్టల మందు త్రాగించారు. 20 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు జరిపారు. ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ శిభిరంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ శంకరయ్య, గోపాలమిత్రలు నర్సింహరావు, నాగేశ్వరరావు, తాజ్‌పాషా, పాండురంగయ్య, విఎల్‌వో, పశువుల పెంపకందారులు, రైతులు పాల్గొన్నారు.

## అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్గం

**నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో కేంద్ర హోమ్‌శాఖా మంత్రి అమిత్‌షా అవమానిస్తూ వ్యాఖ్యానాలు చేయడాన్ని నిరసిస్తూ కేవిపిఎస్ ఆధ్వర్యంలో వివిద దళిత సంఘాల నాయకులు శనివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. కేంద్ర బిజేపి ప్రభుత్వానికి, అమిత్‌షాకు వ్యతిరేకంగా వారు నినాధాలు చేసారు. కే ంద్ర హోమ్‌శాఖా మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, అమిత్‌షా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని వారు నినాధాలు చేసారు. ఈ సందర్బంగా కేవిపిఎస్ జిల్లా నాయకుడు పగిడకత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర బిజేపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రూపుమాపి దాని స్దానంలో మనువాద సిద్దాంతాన్ని తీసుకురావాలని కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. అంబేద్కర్‌ను అవమానించడం దేశప్రజలను ఆవమానించడమేనని ఆయన చెప్పారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత దళిత వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహనాడు అధ్యక్షుడు బట్టపోతుల ప్రకాశం, కేవిపిఎస్ నాయకులు మల్లేశ్వరరావు, పెద్దపాక భాస్కర్, దళిత సంఘాల నాయకులు చిలకబత్తిన వీరబాబు, పొట్టపింజర స్టాలిన్, భిక్షం, మల్లిఖార్జున్, రాంబాబు, రవి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిజిఎస్‌ఆర్‌టిసి లాగెస్టిక్ (కార్గో) సేవలు ప్రారంభం

**నేలకొండపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి లోని కొత్తబస్టాండ్ దగ్గర శనివారం టిజిఎస్‌ఆర్‌టిసి లాగెస్టిక్ (కార్గో) సేవలను కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల ఏటియం వి.రామరావు ప్రారంభించారు. ఈ సందర్బంగా వి.రామారావు మాట్లాడుతూ టిజిఎస్‌ఆర్‌టిసి లాగెస్టిక్ (కార్గో) సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్గో టీమ్‌లీడర్స్ కే.హరివర్మ, ఎస్‌కే.మునీర్‌పాషా, ఎగ్జిక్యూటివ్ బి.వీరభద్రం, ఏజెంట్ భాను తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు



- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కల్లూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం జిల్లా కల్లూరు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ళ మోడల్ గృహ నిర్మాణం శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ పేదవాడి చిరకాల కోరిక పక్కా గృహమని, వాటికి ఇందిరమ్మ రాజ్యంలో మొదటి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో మొత్తం మొదటి విడతగా 4,50,000 ఇళ్ళు ఇస్తున్నామని, నియోజకవర్గానికి 3500 మంజూరు చేస్తున్నామని, 600 మండల కేంద్రాలలో నమూనా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ప్రజలకు చూపెడుతున్నామని తెలిపారు. ఇల్లు నిర్మాణానికి నాలుగు విడతలుగా రూ.5 లక్షలు లబ్దిదారుల ఖాతాల్లో ఇబ్బందులు లేకుండా వేస్తున్నట్లు ఆయన వివరించారు. రాజకీయాలకతీతంగా అనేక సామాజిక వర్గాలలో ఉన్న పేదలందరికీ, ఇళ్ళ స్థలాలు పేదలందరికి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 50 శాతం ఇందిరమ్మ ఇళ్ళ సర్వే పూర్తైనట్లు తెలిపారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇళ్ళు నిర్మించి పేదలకు అందుబాటులోకి తెస్తామని వివరించారు. ప్రజా పాలనలో దాపరికం లేకుండా ప్రజలకు అన్ని విధాలుగా, రాజకీయాలకతీతంగా ప్రజాపాలనలో ప్రజలందరికీ న్యాయం చేస్తామని పొంగులేటి తెలిపారు. గతంలో నిర్మించిన 63 శాతం ఇళ్ళు నాసిరకంగా ఉన్నాయని, మరి కొన్ని మొండి గోడలతో వెక్కిరిస్తున్నాయని అన్నారు. అసంపూర్తిగా వదిలేసిన పూర్తి చేస్తామని తెలిపారు. తెలంగాణ భూ భారతి 2024 చట్టం ద్వారా ప్రతి ఒక్క ఎకరాకు ప్రతి ఒక్కరికి చట్టాన్ని ఏర్పాటు చేస్తున్నామని, చట్టం పూర్తిగా అమలయ్యేంత వరకు మరో రెండు నెలలు సమయం పడుతుందన్నారు. సాదా బైనామా ద్వారా 9 లక్షల దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి ఎకరాకు త్వరలో భద్రత రాబోతుందని తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలకు అవసరమయ్యే విధంగా పరిపాలన చేస్తుంటే ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ప్రభుత్వం అనవసరమైన రాద్ధాంతం చేసుందని అన్నారు. నెల రోజుల్లో కల్లూరును మున్సిపాలిటీగా చేస్తామని, అలాగే కల్లూరుకు పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల మంజూరు చేస్తానని, సత్తుపల్లి నియోజకవర్గాన్ని పాలేరు వలే చూసుకుంటూ మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అదనపు కలెక్టర్ శ్రీజ, ఎంపి రామ సహాయం రఘురామిరెడ్డి, గృహ నిర్మాణ శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, ఎఎంసి చైర్మన్ భాగం నీరజా దేవి, ఆర్డిఓ రాజేంద్ర, తహశీల్దార్ పులి సాంబశివుడు, డీఎల్‌పిఓ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్‌రావు, భాగం ప్రభాకర్‌రావు, ఆలకుంట నరసింహారావు, పలు శాఖల అధికారులు, అనధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి స్వాధీనం



-వాహనాన్ని వదిలి పరారైన కారు డ్రైవర్

-40.25 కేజీల గంజాయి స్వాధీనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది శనివారం భారీ గంజాయిని స్వాధీన పరుచుకున్నారు. వివరాలలోకి వెళితే దుమ్ముగూడెం సీఐ బి.అశోక్‌బాబు ఆదేశాలతో, ఎస్సై బి.గణేష్ తన సిబ్బందితో కలిసి మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామశివారులో శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మారాయిగూడెం వైపు నుంచి ములకపాడు వైపు వస్తున్న రినాల్ట్ డెస్టర్ కారు నడుపుతున్న డ్రైవర్ పోలీసులను చూసి వెనకకు తిరిగి పారిపోయే ప్రయత్నం చేయగా అట్టి కారు ఇంజన్ ఆగిపోయింది. దీంతో కారును అక్కడే ఉంచి పెట్టి డ్రైవర్ పక్కనే ఉన్న అడవిలోకి పారిపోయాడు. కారు వద్దకు వచ్చిన పోలీసులు అనుమానం వచ్చి కారులో తనిఖీలు చేయగా అందులో భారీగా గంజాయిని గుర్తించారు. ఇద్దరు పంచుల సమక్షంలో పంచినామా చేయగా 40.25 కేజీల గంజాయి, సుమారు రూ.10,06,250ల విలువ గల గంజాయిని గుర్తించారు. అట్టి గంజాయిని, కారును స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శరవేగంగా ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు

-అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

-రెవెన్యూ, పోలీసుశాఖల సమక్షంలో పటిష్ట పర్యవేక్షణ

-గోదావరిలోకి భక్తులు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలి

-వైద్యాధికారులు మొబైల్‌టీంలను ఏర్పాటు చేయాలి

-ఈ నెల 27న సీఆర్‌పీపై పోలీసు, గ్రామపంచాయతీ శాఖల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

-గిరిజన సాంస్కృతిక స్టాల్స్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

-డివిజన్, మండల స్థాయి అధికారులతో ఆర్డీవో దామోదర్‌రావు సమీక్షా సమావేశం



భద్రాచలం, ప్రభాతవార్త :

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనం నకు సంబంధించిన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదేశాల ప్రకారం అధికారులందరి సహకారముతో అప్పగించిన విధులను సకాలంలో పూర్తి చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. శనివారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై డివిజన్ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా జనవరి ఆరవ తేదీ నాటికి పూర్తి చేయాలని అన్నారు. ముక్కోటి మహోత్సవ పర్యవేక్షణ, బందోబస్తు ఏర్పాట్లు ఆర్డీవో, పోలీస్ శాఖ సమన్వయంతో చేయడం జరుగుతుందని, లాడ్జి, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించి ధరలు నిర్ణయించాలని అన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీటీవీలు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని, భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి దృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈఈని ఆదేశించారు. హంస వాహనంలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారులను అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వాణ ఎంపీడీవో తాసిల్దార్ చూసుకోవాలని, దుమ్ముగూడెంలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టే విధంగా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి సెక్టార్‌కు ఏర్పాట్ల పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా డిఇ డబ్ల్యు ఎస్, పబ్లిక్ హెల్త్ శాఖ వారు చూసుకోవాలని, భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను, ఎవరైనా భక్తులు తప్పిపోతే తెలియజేసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఐఎన్‌డిపిఆర్ శాఖ వారికి ఆదేశించారు. ఆర్టీసీ తరపున వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు సరిపడా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ తరపున పర్ణశాల, భద్రాచలంలో మొబైల్ టీమ్లు పర్యవేక్షణతో పాటు అంబులెన్సులు ఏరియా ఆసుపత్రిలో పది బెడ్లు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని డిఎం హెచ్ఓ కు ఆదేశించారు. ఎవరైనా భక్తులు గుండెపోటుకు గురైతే సిపిఆర్ ద్వారా శ్వాస అందించడానికి పోలీస్, గ్రామపంచాయతీ సిబ్బందికి ఈ నెల 27న ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డిఎంహెచ్ఓ కు ఆదేశించారు. భక్తుల వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. తెప్పోత్సవం, వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరుచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నందున భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్నందున ఘనంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలం యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఇప్పటికే గోడపత్రికలను పంపిణీ చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా భక్తులు అధిక సంఖ్యలో రావచ్చుని, భద్రాచలాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెంలోని బొజ్జగుప్ప, నారాయణపేట గ్రామాన్ని పర్యాటకులు సందర్శించి గిరిజనుల యొక్క సాంప్రదాయం కట్టడాలు, పర్యాటకులు ఆహ్లాదకరంగా గడపడానికి వివిధ రకాల సాంప్రదాయమైన ఇండ్లు, అదేవిధంగా కిన్నెరసాని లో పుట్టి ప్రయాణం మరియు కాటేజీల నిర్మాణం పనులు జరుగుతున్నందున అందరం సమన్వయంతో కలిసి పని చేసి భక్తులు పర్యాటక స్థలాలకు వెళ్లే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏఎస్పి రవీందర్ రెడ్డి, దేవస్థానం ఈవో రమాదేవి, వివిధ శాఖల డివిజన్ అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలును పట్టించుకోని తహసిల్దార్

. వేంసూర్,డిసెంబర్ 21 ప్రభాతవార్త.



వేంసూర్ తహసిల్దార్ కార్యాలయానికి పేదలు తమ సమస్యలు చెప్పుకోవడానికి వెళితే కనీసం పట్టించుకునే పరిస్థితి లేకుండా పోతుందని,ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం చేయాలని శనివారం దరఖాస్తు ఇవ్వడానికి వెళ్ళిన మహిళలు సుమారు రెండు గంటలపాటు అక్కడ పడి కాపులు పడినా ఉపయోగం లేకుండా పోయిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆరోపించారు. తహసిల్దార్ లేరని,ఆయన వచ్చే వరకు దరఖాస్తు తీసుకోమని చెప్పడంతో తహసిల్దార్ కి ఫోన్ చేస్తే మా ఆర్ఐ ని తీసుకోమని చెప్పడం,ఆర్ఐ ఎమ్మార్వో నాకు ఫోన్ చేస్తేనే తీసుకుంటానని చెప్పటం,ప్రజలతో చెలగాటమాడుతున్న పరిస్థితి దారుణంగా ఉందని ఈ పరిస్థితి ఎక్కడన్నా ఉందా అని దండు వ్యక్తం చేశారు.వారిద్దరి మధ్య సుమారు రెండు గంటలపాటు మహిళలు భోజనం లేక మంచినీళ్లు లేక ఇబ్బందులు పడటం,కార్యాలయం ముందు కూర్చొని కూర్చొని చేసేదేమీ లేక గోడకు తమ వినతి పత్రాన్ని అంటించి వెళ్లడం జరిగిందని దండు ఆదినారాయణ తెలిపారు.ఈ పరిస్థితి చూస్తే ప్రజలు తహసిల్దార్ కార్యాలయానికి రావడానికి భయపడుతున్న పరిస్థితి కనపడుతుందని,అధికారులు ఇదే పరిస్థితి కొనసాగిస్తే సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ హెచ్చరించారు.అధికారులు అంటే రాజులు కాదని ప్రజల యొక్క బాధలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అధికారులు ఒకరిపై ఒకరు పెట్టుకొని ప్రజలతో చెలగాట మాడుతున్న పరిస్థితి మంచిది కాదని,ఆఫీసుకు వచ్చినటువంటి ప్రజలకు కనీస సమాచారం సమాధానం చెప్పి గుర్తించాలని,అధికారులు తమ తీరు మార్చుకోకపోతే జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోతామని దండు ఆదినారాయణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ అధ్యక్షురాలు షేక్.రంజాన్ బి, అజయ్,రమేష్ ,నాగ మల్లేశ్వరి,గంగ ,సలీమా బేగం,గౌతమి,దుర్గ, తిరుపతమ్మ ,మాధవ ,పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు ర్యాలీ



సత్తుపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

వైయస్సార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లిలో, గంగారం గ్రామంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శనివారం కేక్ కట్ చేసి జై జగన్ జై జై జగన్ అనే నినాదాలతో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలోని రింగ్ సెంటర్ నుండి పట్టణ పురవీధుల్లో డీజే పాటలతో మోటార్ సైకిల్ ర్యాలీలతో వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు నాయకులు ముందు భాగంలో ఉండగా ఈ ర్యాలీ నిర్వహించారు. సత్తుపల్లిలో జంగా శ్రీనివాస్ రెడ్డి తదితర ఆ పార్టీ అభిమానులు గంగారం గ్రామంలో మట్ట మారేష్ తదితరుల ఆధ్వర్యంలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు

# సీఎంను కలిసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి

సత్తుపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు చివర రోజైన శనివారం నాడు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డిని సత్తుపల్లిఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు వాటికి అవసరమైన నిధులు గురించి అనుమతులు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యే లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే ప్రతిపాదనల అన్ని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లుఎమ్మెల్యే తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త :

కారేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ వారు మాట్లాడుతూ .క్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని వారు సూచించారు. అలాగే కరుణామయుడైన యేసు ప్రభువు లోక రక్షకుడు శాంతి మార్గాన్ని ప్రబోధించాడని తెలిపారు.మంచి మార్గంలో నడవడం కోసం మార్గం చూపిన వాడిగా ఏసుక్రీస్తును వ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడుమండల పంచాయతీ కార్యదర్శుల సంఘంఅధ్యక్షుడు గుగులోతు నెహ్రూప్రధాన కార్యదర్శిమూడు హరిఉపాధ్యక్షులుమద్దెల వెంకటేష్బెంద్ర అనిల్ కుమార్కొండపల్లి అనిల్ కుమార్కె రామకృష ప్రశాంత్ సురేందర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయంలో శివకృష్ణకు ఘన సన్మానం



కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

కామేపల్లి శాఖ గ్రంథాలయంలో పూజల శివకృష్ణను శనివారం ఘనంగా సన్మానించారు.లైబ్రేరియన్ లలితకుమారి ఆధ్వర్యంలో శాలువాకప్పి సన్మానించి సాధించిన ప్రతిభను ప్రశంసించారు.మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడైన పూజల శివకృష్ణ పిహెచ్‌డితో పాటు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తద్వారా అందరికీ మార్గదర్శకుడు కావాలని ముఖ్య అతిథులుగా హజరైన తహశీల్దార్ సీహెచ్ సుధాకర్ కోరారు.ఇటీవల జువాలజీలో డాక్టరేట్ సాధించిన పూజల శివకృష్ణను అభినందించారు. ఎదరికంలో ఉంటూ దివ్యాంగుడైనప్పటికీ కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్దానికుల ప్రోత్సాహంతో అన్నింటినీ అధిగమించి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించటం హర్షణీయం అన్నారు.మునుముందు కూడా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.కామేపల్లి శాఖ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను నిత్యం పఠనం చేసేవాడని, అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఈ పుస్తక పఠనం ఎంతగానో శివకృష్ణకు దోహదపడిందని లైబ్రేరియన్ లలితకుమార్ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త,జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్, సీనియర్ జర్నలిస్టులు కోటగిరి రాము, ముక్తి సాంబశివ రావు, జర్పుల రమేష్, గ్రామ పెద్దలు పోలూరి రామచంద్రయ్య,దీవెల నర్సింహారావు, ఆళ్ళ రాము, షాహిదా, తులసి, గ్రామస్తులు శివకృష్ణను సన్మానించి పిహెచ్‌డీ పట్టాను సాధించినందుకు అతని కృషి పట్టుదలను ప్రశంసించారు.రానున్న రోజుల్లో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన శివకృష్ణకు ప్రభుత్వం కూడా ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని వారు కోరారు.

# కేఓసిలో పర్యటించిన డైరెక్టర్ ప్రాజెక్టు ప్లానింగ్ ఆఫీసర్

టేకులపల్లి,ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ డైరెక్టర్(ప్రాజెక్ట్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి శనివారం కోయగూడెం ఉపరితలగనిలో పర్యటించారు.ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.యం వీసం కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, యంత్రాల పనిగంటలని పెంచాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమి0చాలని అన్నారు . ఈ కార్యక్రమం ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు మేనేజర్ సౌరబ్ సుమన్ మరియు సర్వే ఆఫీసర్ గంగాధర్ రావు సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గాంధీపురం రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ కు అంతరాయం



కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఖమ్మం ఇల్లందు రహదారి మార్గంలో సింగరేణి మండలం గాంధీపురం రైల్వే గేట్ వద్ద శనివారం ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. రెండు వైపులా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. గాంధీపురం ఎలక్ట్రికల్ రైల్వే లైన్ కు భారీ వాహనాలు తాకకుండా హైట్ గెస్ స్తంభాలతో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసే క్రమంలో వాటిని క్రేన్ ద్వారా తరలించి అమర్చే ఏర్పాటు చేస్తుండడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. .ఆ తర్వాత నెమ్మదిగా వాహనాలను పంపించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ప్రధానంగా ప్రతినిత్యం ఈ గేటు వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్న కారణంగా రైల్వే అధికారులు ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ..కేంద్ర మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలి



. .. కారేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

కేంద్రమంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు మండల కేంద్రమైన కారేపల్లి ప్రధాన వీధిలో అంబేద్కర్ విగ్రహం వర్ద సిపిఎం. సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో శనివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ జిల్లా నాయకులు వై ప్రకాష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు ఝాన్సీ లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కించపరుస్తూ నిండు పార్లమెంటులో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విమర్శించిన అమిత్ షాకు మంత్రి గా కొనసాగే అర్హత లేదని అన్నారు. అంబేద్కర్ గొప్ప అంటూ అంబేద్కర్ కి బదులు దేవున్ని కొలవండి పుణ్యమైనా ఉంటది వ్యాఖ్యానించి అంబేద్కర్ ని తగ్గిస్తూ మాట్లాడిన బిజెపి మంత్రి అమిత్ షా తన హిందుత్వ మతోన్మాద భావాజాలాన్ని పార్లమెంటు సాక్షిగా మాట్లాడటం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు.మనువాద సిద్ధాంతాన్ని అవలంబిస్తూ మతోన్మాత విధానాలు దేశ ప్రజలపై రుద్దాలని చూసే కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలపై లౌకిక శక్తున్ని కూడగట్టుకుని దేశ వ్యాప్త ఆందోళన ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె నరేంద్ర.వజ్జారామారావు.ముక్క సీతారాములు.ముండ్ల ఏకాంబరం.పి ఓ డబ్ల్యు నాయకురాలు వై జానకి.ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు గూగుల్ తేజనాయక్.ఎన్ వి రాకేష్. ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమామతి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రేగళ్ల మంగయ.ఇల్లంగి పిచ్చయ్య.పాసిని నాగేశ్వరరావు.అరెల్లి శ్రీరాములు.జడలనాగేశ్వరరావు.ధరావత్ సక్రు.శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# నిరు పేదలకు అందుబాటులో న్యాయస్థానాలు

## -ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వాంకుడోత్ శివనాయక్

**చర్ల, డిసెంబర్ 21,(ప్రభాతవార్త) :** ఏజెన్సీ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, పేద ప్రజల కోసం న్యాయస్థానాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్, భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వాంకుడోత్ శివ నాయక్ పేర్కొన్నారు.శనివారం డిప్యూటీ డిఎమ్అండ్ హెచ్ ఓ చైతన్య ఆధ్వర్యంలోని వైద్య ఆరోగ్య శాఖ,చర్ల సీఐ రాజువర్మ, పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలతో మండల పరిధిలోని మారుమూల గిరిజన అటవీ ప్రాంత చింతగుప్ప గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు,ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ముందుగా న్యాయవాది సాధనపల్లి సతీష్ వ్యాఖ్యాత గా వ్యవహరించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వాంకుడోత్ శివ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పేద ప్రజలకు న్యాయస్థానాలు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చట్టాలపై అవగాహన కల్పించడం కోసం మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన చింతగుప్ప గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి విశేషమైన కృషిచేసిన చర్ల సిఐ ఏ. రాజువర్మ ను ఈ సందర్భంగా అభినందించారు. అలాగే న్యాయస్థానాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాయని, ప్రతి శనివారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు తమ తమ గ్రామాలలో ఉన్న అన్ని సమస్యలను దరఖాస్తు రూపంలో తీసుకొని సంబంధిత శాఖలకు పంపి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తాయని తెలిపారు.కోర్టుల్లో పేదలకు న్యాయం చేయడం కోసం న్యాయస్థానాలు ప్రభుత్వ లాయర్ ను నియమించి ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేస్తాయని వెల్లడించారు.చర్ల సీఐ రాజు వర్మ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంత ప్రజలు ప్రభుత్వం అందించే విద్య,వైద్యమే గాక న్యాయస్థానాలు అందించే న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంత గ్రామాలకు చెందిన గిరిజనులు మూఢనమ్మకాలను వీడాలని పిలుపునిచ్చారు. అనంతరం న్యాయమూర్తి శివనాయక్ వైద్య ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో అనేకమంది రోగులు పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో చర్ల ఎస్సై ఆర్ నర్సిరెడ్డి, సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ దివ్యనయన,గణేష్, న్యాయవాదులు రావి రామ్మోహన్ రావు, పారాల వెంకటేశ్వర్లు, పేరాల నాగరాజు, సత్యనారాయణ, శారద,దాట్ల సంధ్య,రమేష్, జగదీష్, తిరుమలరావు,సంతోష్, పలువురు పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీలకు వికాస తరంగిణి వితరణ



**చర్ల, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న పేదవారికి ఆపన హస్తం అందించడం మానవ ధర్మమని మానవసేవే మాధవ సేవగా భావించి వికాస తరంగిణి సేవా మార్గంలో ముందుకు సాగుతుందని కొత్తగూడెం వికాస తరంగిణి అధ్యక్షురాలు రమాదేవి పేర్కొన్నారు. కొత్తగూడెం వికాస తరంగిణి చర్ల వికాస తరంగిణి సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని అత్యంత మారుమూల బక్క చింతలపాడు గ్రామంలో ఆదివాసీలకు దాదాపు 80 వేల రూపాయల విలువైన రగ్గులు దుస్తులు చీరలను పంపిణీ చేశారు. గ్రామంలో శనివారం చర్ల మండల వికాస తరంగిణి అధ్యక్షులు గుంజి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం వికాస తరంగిణీ శాఖ వితరణగా నిలిచింది. గ్రామంలో శనివారం వికాస తరంగిణి చర్ల మండల అధ్యక్షుడు గుంజి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దాదాపు రూ.80,000 విలువైన చీరలు, దుస్తులు, రగ్గులను ఆదివాసీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం వికాస తరంగిణి అధ్యక్షురాలు రమాదేవి మాట్లా డారు వికాస తరంగిణి ఎన్నో గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిన వివరించారు. జీవితంలో సేవ చేయడం మహాభాగ్యం అన్నారు. జీవితం కరిగే ముంచని దానిని నలుగురికి పంచడం ద్వారానే ఆ జీవితానికి సార్ధకత చేకూరుతుందన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో మారుమూల ప్రాంతాల పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి సభ్యులు మాట్లాడారు. ఇంత మారుమూల ప్రాంతంలోని ఆదివాసీలకు సేవలందించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నా దాతలు తాటిపల్లి శంకర్ బాబు, బోగా శ్రీనివాస్, అన్నవరపు విద్యాసాగర్, కుడుమూరి శ్రీనివాస్,లగడపాటి రమేష్ లు అందించిన వీటిని ఆదివాసీలకు పంపిణీ చేశారు. వికాస్ తరంగిణి బాధ్యులు శ్యామ్, శంకర్, మనికరావు అశోక్, మల్లికార్జున్, వి వి రమణ తదితరులు పాల్గొన్నారు..

# రాహుల్ విద్యాలయంలో ఘనంగా గణిత దినోత్సవం



**చర్ల, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రాహుల్ విద్యాలయంలో గణిత దినోత్సవం సందర్భంగా ప్రధానాచార్యులు వర్మ రాజు అధ్యక్షతన గణిత విభాగం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా గణిత దినోత్సవాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకట రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ... గణిత దినోత్సవం జరుపుకోవడం వలన విద్యార్థులు గణితం విశిష్టతను తెలుసుకుంటారని, గణితం సాధన చేయడం వలన విద్యార్థులలో క్రమశిక్షణ తో పాటు పోటీ తత్వం పెరుగుతుందని, ప్రపంచంలో ఐటీ రంగం అభివృద్ధి చెందింది అంటే దానికి మూలం గణితమేనని, అలాగే గణితంలో రాణించడం వలనే ప్రపంచ దేశాలలో భారతీయులు మన్ననలు పొందుతున్నారని, మీరు కూడా గణితం పై ఆసక్తి పెంచుకుని గణితంలో పట్టు సాధించాలి అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు గణిత శాస్త్రవేత్తల గురించి ముఖ్యం గా ఆర్యభట్ట ,శ్రీనివాస రామానుజన్ గురించి గణిత ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేసారు. అనంతరం గణిత విషయాలను తెలియ పరిచే సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎంవీఎల్ నరసింహ రావు,దగ్గుపల్లి రాజా,లావణ్య, సంధ్య,కోమలి ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం హైదరాబాద్‌లోని బాలాజీనగర్‌కు చెందిన ప్రదీప్‌రెడ్డి రూ.76,800ల విరాళాన్ని సమర్పించా రు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# శ్రీవేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో వేంచేసి ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో శనివారం విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. అర్చకస్వాములు ఉదయమే ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం, మూలవరులకు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీసుకువచ్చిన పుష్పాలతో, ఫలాలతో గోత్రనామార్చాన నిర్వహించారు. అనేకమంది భక్తులకు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులందరికి అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి 8 మందిఅరెస్టు వారి నుండి రూ 3.లక్షల 80 వేలు స్వాధీనం

**సత్తుపల్లి డిసెంబర్ 21 (ప్రభాతవార్త)** పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి రూ 3, లక్షల 80 వేలు నగదు 8 సెల్ ఫోన్లు 6 మోటర్ సైకిల్ లుస్వాధీనం చేసుకున్న సంఘటన సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామ సమీపంలో జరిగింది. మండలంలో చెరుకుపల్లి గ్రామ సమీపంలో ఒకాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్నారని సమాచారం పోలీసులకు రావటంతో సత్తుపల్లి సిఐటి కిరణ్ ఆధ్వర్యంలో ఎస్సై టీ కవిత సిబ్బందితో శుక్రవారం సాయంత్రం పేకాట స్థావరం పై దాడి చేయడం జరిగింది. దాడిలో 8మంది పేకాట ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి దగ్గర రూ 3 లక్షల 80 వేలు రూపాయలు 8 సెల్ ఫోన్లు ఆరు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని సిఐటి కిరణ్ తెలిపారు. పేకాట ఆడుతుండగా దొరికినవారిలో ఈడ శివనాగరాజు అమ్మపాలెం, మానుకుంట్ల శ్రీను బాబు తిరువూరు, పుచ్చారాజు అమ్మపాలెం, చెప్పల నరసింహారావు రేజర్ల, గూగులోత్ మోహనరావు గుండ్లరేవు, షేక్ సరవర్ పాషా పాత కారాయిగూడెం, షేక్ అబ్దుల్ నూతిపాడు, గోద వకీరయ్యముచ్చనపల్లి అను 8 మంది వ్యక్తులు దొరకగా మిగిలినవారు పరారయ్యారని కేసు నమోదు చేసి నట్లు సిఐ కిరణ్ తెలిపారు.

# ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**.టేకులపల్లి ,(ప్రభాతవార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో శనివారం ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు టేకులపల్లి మండల కేంద్రంలోని బోడ్ రోడ్ సెంటర్లో , కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చారు. అనంతరం స్వీట్లు ,పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో వైయస్ జగన్ అభిమానులు రెడ్యా నాయక్, అంతోటి రాకేష్, పర్వతపు ఉపేంద్ర చారి, కాలే అభినయ్, బానోత్ బాబురావు, బాదావత్ కోటేష్, పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య వెండి పళ్ళెం విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి శనివారం అమెరికాకు చెందిన సందీప్, శాంతి దంపతులు వెండి పళ్ళెం విరాళంగా సమర్పించారు. దేవస్థాన పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాసరావుకు వెండి పళ్ళెంను అందజేశారు. బరువు 648 గ్రాముల బరువైన రూ.60వేల విలువైందిగా వెల్లడించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు డా.తెల్లంకు ఆహ్వానం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన ప్రారంభం కానున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు జనవరి 09,2025, జనవరి 10,2025వ తేదీలలో జరగనున్న తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం బృహత్తర కార్యక్రమాలకు అతిథిగా హాజరవ్వాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి(ఈవో) ఎల్.రమాదేవి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును శనివారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ఈవో వెంట దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగ్నేశ రవీంద్రరాజు ఉన్నారు.